
News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

CK చంద్ర కాంత్ NEWS
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 04 | సంచిక :357 | ఖమ్మం | శుక్రవారం ఫిబ్రవరి 6, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



భారాస.. భాజపాలది

# ఫెవికాల్ బంధం

- మాపై విషం చిమ్మడమే వారి పని
- ఉచిత కరెంట్ కాంగ్రెస్ పేటెంట్
- కరీంనగర్ జిల్లా గుమ్లాపూర్ సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

'భారాస, భాజపాలది ఫెవికాల్ బంధం.. వారెన్ని విమర్శలు చేసినా రాబోయే రోజుల్లో రాష్ట్రాన్ని దేశంలో నంబర్ వన్‌గా తీర్చిదిద్దడమే మా ధ్యేయం..' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం గుమ్లాపూర్ వద్ద గురువారం నిర్వహించిన 'ప్రజాపాలన-ప్రగతి బాట' బహిరంగ సభకు ఆయన హాజరయ్యారు. అంతకుముందు కరీంనగర్, చొప్పదండి మున్సిపాలిటీల్లో పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థులతో సమావేశమై.. ఎన్నికల వ్యూహాలపై దిశా నిర్దేశం చేశారు. రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్‌తో పాటు రూ.45 కోట్లతో ఏటీసీ భవన నిర్మాణం తదితర అభివృద్ధి పనుల శిలాఫలకాలను వేదిక పక్కన ఏర్పాటు చేయగా సీఎం ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అధ్యక్షతన నిర్వహించిన సభలో రేవంత్‌రెడ్డి మాట్లాడారు. "కేసీఆర్, ఆయన కుటుంబ సభ్యులు ఆస్తులు సంపాదించారు.. ఫాంహౌస్‌లు కట్టుకున్నారు.. కానీ పేదలకు ఇస్తామన్న డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, ఇంటికో ఉద్యోగం ఇవ్వలేదు. పదేళ్లలో పన్నుల

మిగతా2లో




## మున్సిపల్ ఎన్నికల బరిలోకి రాజకీయ వారసులు

- వికారాబాద్ నుంచి పోటీలో స్పీకర్ కుమార్తె
- ఖేడ్ నుంచి ఎంపీ సురేశ్ షెట్కర్ తమ్ముడు, అన్న కుమారుడు
- ఆదిలాబాద్ నుంచి జోగు రామన్న కొడుకు ప్రేమేందర్
- రామగుండం నుంచి మాజీ ఎమ్మెల్యే మాలెం మల్లేశం కుమారుడు

మున్సిపల్ ఎన్నికల బరిలోకి రాజకీయ వారసులు దిగారు. దీంతో పురపోరు ఆసక్తికరంగా మారింది. అగ్రనాయకులు పట్టణాల్లోనే బైఠాయించి తమ వారసులను గెలిపించుకునే ప్రయత్నం చేస్తుండటం విశేషం. అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కుమార్తె అనన్య వికారాబాద్ మున్సిపల్ 17వ వార్డు అభ్యర్థిగా బరిలోకి దిగారు. ఆమె గెలుపుకోసం స్పీకర్ ప్రసాద్ కుమార్ తీవ్రంగా యత్నిస్తున్నారు. అక్కడ ఆమె విజయం సాధిస్తే మున్సిపల్ చైర్ పర్సన్ అయ్యే అవకాశాలున్నాయని సమాచారం.

మిగతా2లో



## పెళ్లి బృందం బస్సు లోయలో పడి ఎనిమిది మంది మృతి

- ప్రమాద సమయంలో బస్సులో 60 మంది
- మరో 16 మంది పరిస్థితి విషమం
- మరో వాహనంలో రావడంతో వధూవరులు క్షేమం
- పెళ్లి వేడుక ముగించుకుని వస్తుండగా ఘటన

మిగతా2లో




## జగన్ కు విజయవాడ పోలీసుల నోటీసులు!

- మాజీ మంత్రి జోగి రమేశ్ ఇంటికి వైఎస్ జగన్
- విజయవాడలో రూట్ మార్చాలంటూ పోలీసులు నోటీసులు జారీ
- అంబటి పర్యటనకు వచ్చిన జనాన్ని చూసి ప్రభుత్వం కుట్ర చేస్తోందని వైసీపీ ఆరోపణ
- ముందే రూట్ మ్యాప్ ఇచ్చినా ఆంక్షలు విధించారంటూ ఆగ్రహం

మిగతా2లో

## మేఘాలయ బొగ్గు గనిలో పేలుడు..
# 18 మంది మృతి

షిల్లాంగ్: మేఘాలయలోని ఓ బొగ్గుగనిలో గురువారం పేలుడు సంభవించడంతో 18 మంది కూలీలు ప్రాణాలు కోల్పోయారు. తూర్పు జయంతియా హిల్స్ జిల్లాలోని థంగ్స్కు ప్రాంతంలో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. శిథిలాల కింద మరికొందరు కూలీలు చిక్కుకుపోయినట్లుగా తెలుస్తోంది. దీంతో మృతుల సంఖ్య పెరగొచ్చని అధికారులు భావిస్తున్నారు. మృతుల్లో ఎక్కువమంది అస్సాంకు చెందినవారిగా తెలుస్తోంది. ప్రస్తుతం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఈ గనిని అక్రమంగా నిర్వహిస్తున్నట్లు సమాచారం. ఈ ఘటనపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రూ.2 లక్షలు, క్షతగాత్రులకు రూ.50 వేల చొప్పున పరిహారం ప్రకటించారు.



# విపక్షాల పై నిప్పులు చెరిగిన మోడీ

## విదేశీ డీల్స్ పై వివరణ-విపక్షం వాకౌట్..!




- రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై రాజ్యసభలో ప్రధాని ప్రసంగం
- మాజీ ఆర్మీ చీఫ్ నరవణే పుస్తకంపై చర్చకు పట్టుబట్టిన విపక్షాలు
- ప్రధాని మాట్లాడుతుండగా నినాదాలు.. సభ నుంచి వాకౌట్ చేసిన విపక్ష సభ్యులు
- వికసిత భారత్ లక్ష్యంగా దేశం ముందుకు సాగుతోందన్న ప్రధాని మోదీ
- భారత్‌తో వ్యాపారానికి ప్రపంచ దేశాలు ఆసక్తి చూపుతున్నాయని వ్యాఖ్య

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 05: విపక్షాలతో పాటు గతంలో ప్రధానులుగా పనిచేసిన వాళ్ల తప్పిదాల్ని సరిచేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు ప్రధాని నరేంద్ర మోదీ గురువారం రాజ్యసభలో వెల్లడించారు. నిన్న లోక్ సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ ని మాట్లాడ నివ్వకుండా అడ్డుకున్నందుకు నిరసనగా ఇవాళ ప్రధాని ప్రసంగాన్ని

మిగతా2లో



లోక్‌సభలో ప్రధాని మోదీపై

## దాడికి కుట్ర..?

- లోక్ సభలో ప్రధాని మోదీపై దాడికి కాంగ్రెస్ ప్లాన్: పార్లమెంటు వర్గాలు!
- అందుకే ప్రధాని ప్రసంగం లేకుండానే తీర్మానం
- మోదీ మాట్లాడే సమయంలో దాడి చేసేందుకు ప్లాన్ చేసినట్లు సమాచారం వచ్చిందన్న లోక్ సభ వర్గాలు
- అందుకే మహిళా ఎంపీలను పంపించారని వెల్లడి

గతంలో ఎన్నడూ లేని విధంగా, గురువారం ప్రధానమంత్రి ప్రసంగం లేకుండానే రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానాన్ని లోక్ సభ ఆమోదించింది. అయితే ప్రధాని మోదీపై దాడికి ప్లాన్ జరిగినట్లుగా జాతీయ

మిగతా2లో

## బీజేపీని గెలిపిస్తే రూ.500
# కోట్లు తీసుకొస్తాం



- గ్రామ పంచాయతీలకు కేంద్రం రూ.259 కోట్లు విడుదల చేసిందని వెల్లడి
- కేంద్రం నుంచి వందల కోట్ల రూపాయల నిధులు తెచ్చామన్న బండి సంజయ్
- బీజేపీని గెలిపిస్తే మినీ స్టేడియం నిర్మిస్తామని హామీ

మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీని గెలిపిస్తే మొదటి విడతగా తెలంగాణకు రూ.500 కోట్లు తీసుకొస్తామని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ వెల్లడించారు. హుజూరాబాద్‌లో నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడుతూ, గ్రామ పంచాయతీలకు ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం రూ.259 కోట్లు విడుదల చేసిందని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.
గత కొన్నేళ్లుగా హుజూరాబాద్ అభివృద్ధి చెందలేదని విమర్శించారు. కాంగ్రెస్ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని మండిపడ్డారు. కేంద్రం నుంచి అభివృద్ధి పనుల కోసం వందల కోట్ల రూపాయలు తీసుకొచ్చామని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని పరికరాలను తీసుకొస్తే రాష్ట్ర ప్రభుత్వం మాత్రం అవసరమైన సిబ్బందిని నియమించడం లేదని విమర్శించారు. కాంగ్రెస్

మిగతా2లో

# విద్య ఉన్న చోటే గౌరవం నిలుస్తుంది

**గురుకుల ప్రతిష్టను నిలబెట్టే బాధ్యత విద్యార్థులదే: ఎంఈఓ నాగిరెడ్డి**




**సీకే న్యూస్ ప్రతినిధి ఇస్లావత్ నరసింహ ఏన్కూరు ఫిబ్రవరి 05 2026:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మంచి పేరు ప్రఖ్యాతులు సంపాదించిన ఏన్కూరు గురుకుల పాఠశాల కళాశాల ప్రతిష్టను మరింత పెంపొందించేందుకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) పి. నాగిరెడ్డి పిలుపునిచ్చారు. గురువారం గురుకుల పాఠశాలలో పదో తరగతి మరియు ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం విద్యార్థుల వీడ్కోలు సభ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.

ఈ సందర్భంగా ఎంఈఓ నాగిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే శక్తి విద్యలోనే ఉందని తెలిపారు. విద్య కేవలం ఉద్యోగావకాశాలకే పరిమితం కాకుండా, వ్యక్తిత్వ వికాసానికి, సమాజానికి బాధ్యతగల పౌరులుగా తీర్చిదిద్దడానికి దోహదపడాలని అన్నారు. విలువలతో కూడిన శాస్త్రీయ విద్యను అందిపుచ్చుకోవడం ద్వారా విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని పేర్కొన్నారు. నేటి పోటీ ప్రపంచంలో నిలబడాలంటే క్రమశిక్షణ, పట్టుదల, కష్టపడే తత్వం విద్యార్థుల్లో తప్పనిసరిగా ఉండాలని సూచించారు.

గురుకుల విద్యా వ్యవస్థ విద్యార్థులకు సమగ్ర అభివృద్ధి కలిగించే విధంగా రూపొందించబడిందని ఆయన వివరించారు. చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, వ్యక్తిత్వ వికాస కార్యక్రమాల్లోనూ విద్యార్థులు చురుకుగా పాల్గొనాలని కోరారు. పాఠశాలలో పొందిన విద్య, గురువుల మార్గదర్శనం జీవితాంతం ఉపయోగపడుతుందని గుర్తుచేశారు. విద్యార్థులు తమ లక్ష్యాలను స్పష్టంగా నిర్ధేశించుకొని వాటిని సాధించడానికి నిరంతరం శ్రమించాలని సూచించారు.

తహసిల్దార్ సి.హెచ్. శేషగిరిరావు మాట్లాడుతూ గురుకుల పాఠశాలలు గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నాయని తెలిపారు. విద్యార్థులు అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. గురువులు అందిస్తున్న మార్గదర్శకత్వాన్ని గౌరవించి జీవితంలో మంచి పౌరులుగా ఎదగాలని సూచించారు.

పాఠశాల ప్రిన్సిపాల్ వేము రాజు మాట్లాడుతూ పాఠశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థి మంచి ఫలితాలు సాధించి సంస్థకు మరింత పేరు తీసుకురావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. గురుకుల పాఠశాల విద్యార్థులు గతంలో సాధించిన విజయాలను గుర్తుచేస్తూ, ఈ సంవత్సరం విద్యార్థులు కూడా అదే స్థాయిలో ప్రతిభ కనబరచాలని కోరారు. విద్యార్థులు సమయాన్ని సక్రమంగా వినియోగించుకొని, ఉపాధ్యాయుల సూచనలను పాటిస్తూ చదువులో రాణించాలని సూచించారు.

ఈ సందర్భంగా విద్యార్థులు తమ అనుభవాలను పంచుకుంటూ గురువులకు కృతజ్ఞతలు తెలిపారు. గురుకుల పాఠశాలలో పొందిన విద్య, క్రమశిక్షణ తమ జీవితానికి బలమైన పునాది వేసిందని చెప్పారు. పాఠశాల నిర్వహణ, ఉపాధ్యాయుల సేవలను కొనియాడుతూ భావోద్వేగంగా స్పందించారు.

ఈ కార్యక్రమంలో ఏటీపీ శ్రీనివాస్, డిప్యూటీ వార్డెన్ అంజాద్ పాషా, సీనియర్ ఉపాధ్యాయురాలు ఎం. లక్ష్మి, ఇతర ఉపాధ్యాయులు, సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగి విద్యార్థులకు ఆత్మీయ వీడ్కోలు పలికారు.

# పేదోడి ఇల్లు కంటే కాళేశ్వరం కమిషన్లే ముఖ్యం అనుకున్నారు.

**గత పాలకులపై అశ్వారావుపేట మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో మంత్రి పొంగులేటి నిప్పులు**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ అశ్వారావుపేట ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 05,**మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా అశ్వారావుపేట లో గురువారం నిర్వహించిన భారీ రోడ్ షోలో తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రతిపక్షాలపై విమర్శనాస్త్రాలు సంధించారు. గత పదేళ్ల పాలనలో పేదవాడి సొంతింటి కలను కేసీఆర్ ప్రభుత్వం తుంగలో తొక్కిందని, కమిషన్ల కోసమే ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇచ్చారని ఆయన మండిపడ్డారు.కమిషన్ల కక్కుర్తితోనే ఇళ్ల నిర్మాణం నిర్లక్ష్యం! ప్రచార సభల్లో మంత్రి మాట్లాడుతూ గత పాలకులు పేదవాడి ఆత్మగౌరవమైన ఇల్లు కట్టించడం కంటే, తమ జేబులు నింపుకోవడానికే మొగ్గు చూపారు. పేదవాడికి ఇల్లు కట్టిస్తే కమిషన్లు రావని, లక్షల కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా వచ్చే వేల కోట్ల కమిషన్ల కోసమే ప్రాధాన్యత ఇచ్చారు అని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ఏడాదిలోనే 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసిందని, అందులో అశ్వారావుపేటకే 4,500 ఇళ్లు కేటాయించినట్లు గుర్తుచేశారు.దొరల పాలన వర్సెస్ పేదల పాలన నాడు వరి వేస్తే ఉరే అన్న దొరల పాలన చూశాం.. నేడు రైతును రాజును చేస్తున్న ఇందిరమ్మ పాలన చూస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. గత ప్రభుత్వం రైతులకు బేడీలు వేస్తే, తాము అధికారంలోకి వచ్చిన 9 నెలల్లోనే 21 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేసి చిత్తశుద్ధిని నిరూపించుకున్నామన్నారు. ప్రతిపక్షాలకు డిపాజిట్లు కూడా దక్కవు అశ్వారావుపేట అభివృద్ధిని విస్మరించిన వారికి ఈ ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమని మంత్రి హెచ్చరించారు. రూ. 230 కోట్లతో నియోజకవర్గాన్ని మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతున్నామని హామీ ఇచ్చారు. సర్వే నంబర్ 911, 1228 వంటి దశాబ్దాల నాటి భూ సమస్యలను పరిష్కరించే బాధ్యత రెవెన్యూ మంత్రిగా తానే స్వయంగా తీసుకుంటానని హామీ ఇచ్చారు. మొన్నటి ఫలితాలే రిపీట్ అవుతాయి.అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రానికే 'తీపి కబురు' అందించిన అశ్వారావుపేట, ఇప్పుడు మున్సిపల్ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ ప్రభంజనానికి నాంది పలకబోతోందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అభ్యర్థులను, మిత్రపక్షమైన సీపీఐ(ఎం) అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించి, ప్రతిపక్షాలకు రాజకీయ సమాధి కట్టాలని పిలుపునిచ్చారు.

# లక్ష్యసాధనకు విద్యార్థులు కష్టపడాలి: ప్రిన్సిపాల్ వేము రాజు

**విద్యతో పాటు విలువలు అవసరం గురుకులంలో వీడ్కోలు సభ**




**సీకే న్యూస్ ప్రతినిధి ఇస్లావత్ నరసింహ ఏన్కూరు ఫిబ్రవరి 05 2026:** విలువలతో కూడిన శాస్త్రీయ విద్య ఎంతో అవసరమని ఏన్కూరు గురుకుల పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ వేము రాజు పేర్కొన్నారు. గురువారం గురుకుల పాఠశాల కళాశాలలో పదో తరగతి, ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది.

ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ వేము రాజు మాట్లాడుతూ నేటి సమాజంలో విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఉందని తెలిపారు. విద్యతో పాటు మంచి విలువలు, క్రమశిక్షణ, సమాజపట్ల బాధ్యతాభావం విద్యార్థుల్లో ఉండాలని సూచించారు. లక్ష్యసాధన కోసం విద్యార్థులు కష్టపడి శ్రమించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. గురుకులంలో నేర్చుకున్న మంచి విలువలు, నైతికత జీవితాంతం విద్యార్థులకు దారి చూపుతాయని అన్నారు.

అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ గురుకులంలో విద్యార్థులతో గడిపిన సమయం తమకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని తెలిపారు. విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకొని గురుకులానికి మంచి పేరు తీసుకురావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎలాంటి సవాళ్లు ఎదురైనా ధైర్యంగా ఎదుర్కొని ముందుకు సాగాలని సూచించారు.

ఈ సందర్భంగా విద్యార్థులు గురుకులంలో గడిపిన మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. తమ వ్యక్తిత్వ వికాసానికి గురుకుల విద్య ఎంతో దోహదపడిందని పేర్కొన్నారు. గురుకులాన్ని, స్నేహితులను విడిచి వెళ్లడం బాధాకరంగా ఉన్నప్పటికీ భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని సంకల్పించారు.

కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి అందరినీ అలరించారు. పాటలు, నృత్యాలు, వినోద కార్యక్రమాలు నిర్వహించి సభలో ఆనందోత్సాహాలు నింపారు. జూనియర్ విద్యార్థులు సీనియర్ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ ఆత్మీయంగా వీడ్కోలు పలికారు.

ఈ కార్యక్రమంలో ఏటీపీ శ్రీనివాస్, డిప్యూటీ వార్డెన్ అంజాద్ పాషా, సీనియర్ ఉపాధ్యాయులు ఎం. లక్ష్మి, ఇతర ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. చివరగా విద్యార్థులకు జ్ఞాపికలు అందజేసి భవిష్యత్తులో విజయాలు సాధించాలని శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఈవీఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్), ఫిబ్రవరి 05,** గురువారం ఆర్డీవో కార్యాలయం ప్రాంగణంలో ఈవీఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఈవీఎం భద్రతకు సంబంధించి ప్రతినెల తనిఖీ చేయడం జరుగుతుందని, ఇందులో భాగంగా గురువారం సందర్శించడం జరిగిందని తెలిపారు. ఈ పరిశీలనలో భాగంగా సీసీ కెమెరా గదిలో కెమెరాల పనితీరును పరిశీలించారు. అనంతరం ఆయన గోడౌన్ పరిసర ప్రాంతంలో పరిశుభ్రంగా ఉంచాలని, అనుమతి లేనిదే ఎవరిని లోపలికి అనుమతించరాదని అధికారులకు సెక్యూరిటీ గార్డ్ కు తెలిపారు. అనంతరం తనిఖీ రిజిస్టర్లు సంతకం చేశారు.




ఈ తనిఖీలో కలెక్టర్ వెంట ఎన్నికల సూపరిండెంట్ రంగ ప్రసాద్, ఎన్నికల సిబ్బంది నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి.



**: జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),ఫిబ్రవరి 05,**జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధిత శాఖలు సమన్వయంతో ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. గురువారం ఐడీఓసీ లోని కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫిరెన్స్ ద్వారా జిల్లా స్థాయి రహదారి భద్రతా కమిటీ సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా జనవరి నెలలో 49 రోడ్డు ప్రమాదాలు జరగగా 17 మంది మృతి చెందినట్లు తెలిపారు. ప్రమాదాలు జరిగిన ప్రదేశాలను గుర్తించి, ఆయా ప్రాంతాల్లో మరొక్క ప్రాణం పోకుండా తక్షణమే అవసరమైన అన్ని నివారణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రతి నెల ప్రమాదాల వివరాలను సమీక్షిస్తూ, ప్రమాదాలకు దారి తీసే కారణాలను గుర్తించి వాటి నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. రహదారుల మరమ్మతుల కోసం ప్రత్యేకంగా రోడ్డు రిపేర్ గ్యాంగ్‌ను ఏర్పాటు చేయాలని, రహదారుల మరమ్మతులకు అవసరమైన సామాగ్రి, పనిముట్లు, వనరులపై సమగ్ర నివేదికలు సమర్పించాలని సూచించారు. ప్రమాదాలకు కారణమయ్యే గుంతలు, దెబ్బతిన్న రహదారులు, సూచికల లేమి వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.

పాఠశాలల్లో మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల కలిగే ప్రమాదాలు, రహదారి భద్రత అంశాలపై అవగాహన కల్పించే వీడియోలు, చిత్రాలను ప్రదర్శించాలని ఆదేశించారు. ఎన్సీసీ విద్యార్థుల ద్వారా హెల్మెట్ వినియోగంపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.

ప్రతి బ్లడ్ బ్యాంకులో రక్త నిల్వలపై క్రమం తప్పకుండా నివేదికలు అందించాలని, ఎక్కడైనా రక్త కొరత ఉన్నట్లయితే వెంటనే రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. రహదారి ప్రమాదాలు జరిగిన అత్యవసర సమయాల్లో బాధితులకు తక్షణ వైద్య సేవలు అందేలా వైద్య శాఖ అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు.

జిల్లా వ్యాప్తంగా సమగ్ర ట్రాఫిక్ మేనేజ్మెంట్ ప్లాన్ రూపొందించాలని, ఎక్కడ సిగ్నల్ లైట్లు అవసరమో, డైవర్షన్లు, డివైడర్లు, ప్రమాద సూచికలు తదితర అంశాలపై మున్సిపల్ కమిషనర్లు వివరమైన నివేదికలు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. జాతీయ రహదారులపై చేపడుతున్న మరమ్మతులు, కనెక్టివిటీ రహదారుల పనులను రెండు వారాల్లో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ , ప్రమాదాలు జరిగిన ప్రదేశాల్లో నిర్ణీత కాలపరిమితిలో తగిన చర్యలు చేపట్టాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 38 బ్లాక్ స్పాట్లు, 62 ప్రమాదాలకు అవకాశం ఉన్న ప్రదేశాలను గుర్తించినట్లు వెల్లడించారు. ఈ ప్రాంతాల్లో సంబంధిత శాఖల అధికారులు నిరంతర పర్యవేక్షణ చేపట్టి, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా చర్యలు అమలు చేయాలని సూచించారు. అవసరమైన చోట ట్రాఫిక్ సిగ్నల్స్, అనుమతులు, ఇతర సాంకేతిక చర్యలు వేగంగా చేపట్టాలని అన్నారు.

ఈ సమావేశంలో ఆర్ అండ్ బి డిఈ నాగేశ్వరరావు సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులపై గ్రామ సర్పంచ్ సామాజిక తనిఖీ



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకాని మండలం తిర్లాపురం గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా తిమ్మినేనిపాలెం గ్రామ పరిధిలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను తిర్లాపురం గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు తిమ్మినేనిపాలెం గ్రామ సర్పంచ్ కొమ్ము ప్రభు గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ వీరబాబు మాట్లాడుతూ గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించారు.ఉదయం ఆరు గంటలకే పనిలోకి వచ్చి, 11:30 గంటలు వరకు పని చెయ్యాలి, సూచించిన కొలతలు ప్రకారం పనులు చేసి అధిక వేతనం పొందాలని, తమ వెంట తాగునీటిని విదిగా తెచ్చుకోవాలని ఉపాధి హామీ పనిప్రదేశంలో పని చేసే వారి పేర్లనే మస్టర్లలో హాజరు వేసేలా మేట్‌లు మరియు కూలీలు చూడాలని, కేంద్రం కొత్తగా అమలులోకి తీసుకురానున్న పథకంలో రైతులకు, కూలీలకు మరింత ఉపాధి లభించనుంది. కనీ స వేతనాన్ని రూ.306కు పెంచారు. ఇప్పటి దాకా 100 రోజుల పనులు కల్పిస్తుండగా. ఇకనుంచి 125రోజుల పని దినా లుంటాయి.ఈ పథకం కింద లబ్ది పొంది గ్రామ అభివృద్ధికై ప్రతి ఒక్కరు కృషి చేయాలని గ్రామ సర్పంచ్ వివరించారు ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం ఫీల్ అసిస్టెంట్ మడిపల్లి రామకృష్ణ, ఉపాధి కూలీలు పాల్గొన్నారు

# సిటీ స్టైల్ జిమ్ లో సీఎం కప్ లో భాగంగా 10వ తారీఖున జిల్లాస్థాయి పవర్ లిఫ్టింగ్ ఎంపిక పోటీలు.

**జిల్లా ప్రధాన కార్యదర్శి జివి రామిరెడ్డి...**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 05,**గ్రామీణ స్థాయి క్రీడాకారుల యొక్క ప్రతిభను వెలికి తీసేందుకు ఏర్పాటుచేసిన సీఎం కప్ లో భాగంగా ఈ నెల 10వ తారీఖున భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ సెంటర్ నందు ఉదయం 9 గంటలకు ఈ పోటీలు ప్రారంభమవుతాయని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ జివి రామిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆన్లైన్లో ఎంపిక చేసుకున్న పవర్ లిఫ్టింగ్ క్రీడాకారులు అందరూ కూడా ఈ యొక్క జిల్లాస్థాయి ఎంపిక పోటీలలో పాల్గొని, ఎంపిక పోటీల్లో సెలెక్ట్ అయి, స్టేట్ లెవెల్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో విజయం సాధించి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు ఎక్కువ పతకాలు తీసుకొని రావాలని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ పోటీలో పాల్గొనే క్రీడాకారులకు మధ్యాహ్నం ఉచిత భోజన సదుపాయం కలదు. మరిన్ని వివరములకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనరల్ సెక్రెటరీ జీవి రామిరెడ్డి నెంబర్ 9966 588 688, 9642 120 130 లను సంప్రదించాలని తెలియజేశారు.


# ఘనంగా శ్రీ శ్రీ శ్రీ భవాని శంకర స్వామి వారి జ్యోతి ఇరుముడి మహోత్సవమా.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఫిబ్రవరి 5.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని రెడ్ల రేపాక గ్రామంలో ఈరోజు అంగరంగ వైభవంగా శ్రీ శ్రీ భవాని శంకరా స్వామి వారి జ్యోతి ఇరుముడి మహోత్సవం ఘనంగా బంధారపు నవీన్ గౌడ్ ఆధ్వర్యంలో స్వామివారికి మహోత్సవ వేడుకలు నిర్వహించినారు. ఈ మహోత్సవానికి ముఖ్య అతిధులుగా గురుస్వామి సూరి సత్యనారాయణ గౌడ్ హాజరైనారు.

ఈ కార్యక్రమంలో స్వాములు మత్స్యగిరి మల్లేష్ బాబి వెంకటేష్ మల్లయ్య ఆనంద్ అరవింద్ సాయి నితిన్ భాను నందు లింగస్వామి బాలరాజు హర్ష తదితరులు పాల్గొన్నారు.

# స్వతంత్రుల ముసుగులో వస్తే నమ్మకండి!





- **అధికారం లేని ప్రత్యర్థులతో అభివృద్ధి సాధ్యమా?**
- **శీనన్న మనిషిని' అని చెప్పుకుంటే బుద్ధి చెప్పండి.**
- **అధికారం మనది.. అభివృద్ధి చేసేది మనమే : మంత్రి పొంగులేటి.**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 05,**కొత్తగూడెం : "ఎన్నికల వేళ స్వతంత్రుల ముసుగులో వచ్చే కొత్త అవతారాలను నమ్మవద్దు.. 'నాకు శీనన్న తెలుసు, ఆయనకు నేను సన్నిహితుడిని' అంటూ మీ ముందుకు వచ్చే వారు ఎవరికీ దగ్గర కాదు" అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల ప్రచారం లో భాగంగా గురువారం పలు డివిజన్లలో నిర్వహించిన రోడ్ షోలలో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు.

రాజకీయ లబ్ధి కోసం సొంత మనుషులమని చెప్పుకునే వారి పట్ల కార్యకర్తలు, ఓటర్లు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.

అధికారం లేని వారికి ఓటెందుకు?

ప్రతిపక్షాల తీరును ఎండగడుతూ.. "ప్రభుత్వం మనది, అధికారం మనది. అభివృద్ధి చేసే సత్తా కూడా మనకే ఉంది. కనీసం అధికారం చేతిలో లేని ప్రత్యర్థులు ప్రజలకు ఏం చేస్తారు? వారు ఏ విధంగా అభివృద్ధిని తీసుకువస్తారు?" అని అన్నారు. అభివృద్ధి చేయాలన్నా, నిధులు తేవాలన్నా అది అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వానికే సాధ్యమని స్పష్టం చేశారు.

ఇండ్లు ఇచ్చేది నేనే.. పట్టాలు ఇచ్చేది నేనే!

గృహ నిర్మాణం, రెవెన్యూ శాఖలు తన వద్దే ఉన్నాయని గుర్తు చేస్తూ, ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇచ్చే అధికారం తనకు ఉందని పొంగులేటి పేర్కొన్నారు. ఏప్రిల్ నుంచి మరో విడత ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ప్రారంభిస్తామని, అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. అధికారం మన దగ్గర ఉన్నప్పుడు ప్రత్యర్థుల మాటలకు తావులేదని కార్యకర్తల్లో ఉత్సాహం నింపారు.

సైనికుల్లా కదలండి..

కాంగ్రెస్ – సీపీఎం కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు. ఒక్కో కార్యకర్త రేవంత్ రెడ్డిలా, పొంగులేటిలా మారి విపక్షాల కుట్రలను తిప్పికొట్టాలని కోరారు. స్వతంత్రుల ముసుగులో వస్తున్న మోసకారి శక్తులకు ఈ నెల 11న జరిగే ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెప్పి, కొత్తగూడెంపై హస్తం జెండా ఎగురవేయాలని మంత్రి పిలుపునిచ్చారు.





## కొత్తగూడెం న్యాయవాదుల విధులు బహిష్కరణ..



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),ఫిబ్రవరి 05,**బుధవారం చేవెళ్లకు చెందిన యువ మహిళా న్యాయవాది కుమారి స్వప్న హత్యను తీవ్రంగా ఖండిస్తూ, గురువారం కొత్తగూడెం జిల్లా కోర్టు ఎదుట న్యాయ వాదులు ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తెలంగాణ రాష్ట్ర ఫెడరేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన నిరసన కార్యక్రమంలో న్యాయవాదులు విధులు బహిష్కరించి, జిల్లా కోర్టు మెయిన్ గేట్ ఎదుట నిరసన వ్యక్తం చేస్తూ నినాదాలు చేశారు. న్యాయవాదుల పై జరుగుతున్న దాడులు వ్యక్తులపై మాత్రమే కాకుండా, మొత్తం న్యాయ వ్యవస్థపై జరుగుతున్న దాడులేనని వారు స్పష్టం చేశారు.

యువ న్యాయవాది స్వప్న గతంలో మూడుసార్లు పోలీసులను ఆశ్రయించినప్పటికీ సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని, నాలుగో సారి ఆమె తన ప్రాణాలతో మూల్యం చెల్లించుకోవాల్సి వచ్చిందని న్యాయవాదులు ఆవేదన వ్యక్తం చేశారు. కొద్ది రోజుల్లో వివాహం చేసుకుని కొత్త జీవితం ప్రారంభించాల్సిన సమయంలో దుండగుల చేతుల్లో ఆమె భవిష్యత్తు చిద్రమైందని లక్కినేని సత్యనారాయణ పేర్కొన్నారు. ఇది కేవలం ఒక హత్య మాత్రమే కాదని, పోలీస్ వ్యవస్థ నిర్లక్ష్యానికి మరియు పాలనా వైఫల్యానికి వచ్చిన ఘోర ఫలితమని న్యాయవాదులు తీవ్రంగా విమర్శించారు. నిందితులను వెంటనే అరెస్టు చేయాలని, కేసును ఫాస్ట్ ట్రాక్ కోర్టులో విచారించాలని, బాధ్యతా రాహిత్యంగా వ్యవహరించిన అధికారులను తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే స్వప్న తల్లికి మరియు ఆమె సహచరులకు పూర్తి స్థాయి రక్షణ కల్పించాలని కోరారు. ఈ ఉద్యమం ఇక్కడితో ఆగదని, న్యాయవాదుల రక్షణ చట్టం అమలులోకి వచ్చే వరకు న్యాయవాదులు నిద్రపోరని స్పష్టం చేశారు. ప్రతి స్వరం ఒక ఉద్యమంగా మారుతుందని, ప్రతి న్యాయవాది ఒక అగ్నికణంగా మారతాడని లక్కినేని హెచ్చరించారు. స్వప్న కుటుంబానికి రాష్ట్రవ్యాప్తంగా న్యాయవాదులందరూ అండగా నిలుస్తారని ఈ సందర్భంగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ లీగల్ ప్రోఫేషనల్స్ అసోసియేషన్ (ఐ.యల్.పి.ఏ) ఐలు, ఐఏయల్, న్యాయవాది పరిషత్ ప్రతినిధులతో పాటు మహిళా న్యాయవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కొత్తగూడెం కార్పోరేషన్ పై ఎర్రజెండా ఎగరాలి

- **సిపిఐ, టిడిపి, ప్రజా సంఘాల కూటమిని గెలిపించండి**
- **ఓట్ల కోసం మోనగాళ్లు వస్తున్నారు జాగ్రత్త**
- **పూటకో పార్టీ మారే కంత్రీల మాటలు నమ్మకండి**
- **కమ్యూనిస్టుల గెలుపుతో అభివృద్ధి వేగవంతం. కూనంనేని**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 05,**
ఈ ఎన్నికల్లో ఘనం విజయాన్ని సాధించి కొత్తగూడెం కార్పోరేషన్ పై ఎర్రజెండా ఎగురవేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎలి కూనంనేని సాంబశివరావు అన్నారు. కార్పోరేషన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం ఆయన 57 డివిజన్ అభ్యర్థి సహేరా మహ్మద్, 56 విడిజన్ అభ్యర్థి గడ్డం శాంతిప్రియ, 55 డివిజన్ అభ్యర్థి చల్లా భాస్కర్ రావు, 28వ డివిజన్ అభ్యర్థి కోలపూరి ధర్మరాజు, 29వ డివిజన్ అభ్యర్థి మాచర్ల శ్రీనివాస్, 30వ డివిజన్ అభ్యర్థి బ్యాండు దుర్గ, 52వ డివిజన్ అభ్యర్థి బానోత్ కళావతి, 53వ డివిజన్ అభ్యర్థి బండి నర్సింహారావు, 54వ డివిజన్ అభ్యర్థి పల్లపోతు భాగ్యలక్ష్మీ విజయాన్ని కాంక్షిస్తూ విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా డివిజన్ల వ్యాప్తంగా అనూహ్య స్పందన లభించింది. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ, సిపిఐ, టిడిపి, ప్రజా సంఘాల కూటమిగా పోటీలో ఉన్న సిపిఐ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. తాను ఎంఎల్ ఏగా గెలిచిన ఈ రెండేళ్ల కాలంలో కోట్లాది రూపాయల నిధులు తీసుకొచ్చి మారుమూల ప్రాంతాలను సైతం అభివృద్ధి చేశామని చెప్పారు. ప్రభుత్వంతో మాట్లాడి పెద్ద ఎత్తున నిధులను తీసుకొచ్చి సమగ్రాభివృద్ధిని చేస్తామన్నారు. సిపిఐ కూటమి అభ్యర్థులకు ఓట్లు వేయడమంటే తనకు ఓట్లు వేసినట్లే అని, గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆశీర్వదించినట్లుగానే ఈ కార్పోరేషన్ ఎన్నికల్లో కూడా గెలిపించాలని, తద్వారా మరింత అభివృద్ధి చేసుకునేందుకు వీలుంటుందన్నారు. నిత్యం ప్రజలతో మమేకమై ఉండే సిపిఐకి ప్రజా సమస్యలపై ఎక్కువ అవగాహన ఉంటుందని, అలాంటిది మన అభ్యర్థులే కార్పోరేటర్లుగా ఉండటం ద్వారా ప్రజలకే మేలు చేకూరుతుందని, కంకి కొడవలి గుర్తుకు ఓట్లు వేసి సిపిఐ, టిడిపి, ప్రజా సంఘాల కూటమి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ ఎన్నికల సమయంలో పూటకో పార్టీ మారుతూ, నిమిషానికో కండువా కప్పుకునే కంత్రీగాళ్లు మీ వద్దకు వస్తుంటారని, కళ్లబొల్లి మాటలు చెప్పిన ఓట్లు దండుకుని ముఖం చాటేస్తారని, అలాంటి వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజలు ప్రలోబాలకు లొంగకుండా మంచివారైన సిపిఐ కూటమి అభ్యర్థులను గెలిపించాలన్నారు. ఎంఎలిది ఏముందిలే, సిపిఐకి ఏముందులే అంటూ కొందరు ఇష్టాను సారంగా మాట్లాడుతున్నారని, తామేప్పుడూ ఎవ్వర్నీ విమర్శించలేదని హితవు పలికారు. కాంగ్రెస్తో సీట్ల సంఖ్య సర్దుబాటు కాని కారణంగా సిపిఐ కూటమి 60డివిజన్ల వ్యాప్తంగా పోటీలో ఉందని, ఈ ప్రాంత ప్రజల ఆకాంక్షలు, అభిష్టాల మేరకు ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. అనూహ్య స్పందన : డివిజన్ల వ్యాప్తంగా సిపిఐ, టిడిపి, ప్రజా సంఘాలు నిర్వహిస్తున్న ప్రచారానికి అనూహ్య స్పందన లభిస్తోంది. కూనంనేని ప్రచార రథానికి చుట్టూ పెద్ద ఎత్తున ప్రజల గుమిగూడుతూ సిపిఐ జిందాబాద్, ఎన్నికల గుర్తు కంకికొడవలికే మా ఓటు అంటూ నినాదాలు చేస్తున్నారు. ఈ సందర్భంగా ప్రజలు ఆయన వద్దకు వచ్చిన పలు విషయాలను చర్చిస్తూ తామంతా పాత కాంగ్రెడ్ల కుటుంబీకులమే అంటూ చెబుతూ మీకే ఓటు వేస్తామని మాటిస్తున్నారు. ఈ ప్రాంతాలన్నీ అప్పట్లో కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ఇచ్చిన కాలనీలే అని ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. దీంతో కూనంనేని మరింత ఉత్సాహంతో ప్రచారంలో ముందుకు సాగుతున్నారు. ప్రజానాట్యమండలి కళాకారుల డప్పువాయిద్యాలు, స్టెప్పులు ప్రచారానికి చైతన్యాన్ని ఇస్తున్నాయి. ఈ ప్రచార కార్యక్రమాల్లో కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళీ, దుర్గరాశి వెంకన్న, చలిగంటి శ్రీనివాస్, వైఉదయ్ భాస్కర్, భూక్యా దస్రు, కొమారి హన్మంతరావు, కందుల భాస్కర్, గెద్దాడు నగేష్, నెరేళ్ల రమేష్, మునిగడవ వెంకటేశ్వర్లు, మునిగడప పద్మ, వంగా వెంకట్, రమణమూర్తి, నిమ్మగడ్డ వెంకటేశ్వర్లుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## విశ్రాంత వీరుల అరెస్టులు బాధాకరం.

**పెన్షనర్స్ యూనియన్ నాయకుల ఖండన.**



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** 2024 మార్చి మార్చి తర్వాత రిటైర్అయినటువంటిఉద్యోగస్తులయొక్కజిపిఎఫ్,గ్రాటివిటీ, కమిటేషన్ ,ఈఎల్ ఎన్కాష్మెంటు మొదలగున్నవి ప్రభుత్వం ఇవ్వకుండా 63 సంవత్సరాలు పైబడిన వారిని అక్రమంగా అరెస్టు చేయటాన్ని తమ సంఘం ఖండిస్తుందని వారు తెలిపారు. రిటైర్మెంట్ అయిన వెంటనే ఇవ్వాల్సిన బకాయిలను ప్రభుత్వం 23 నెలలు అయినప్పటికీ ఇంతవరకు రిటైర్మెంట్ ఉద్యోగస్తులకు ఇవ్వకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తుందని వారు విమర్శించారు. బక్క జడ్సన్ నాయకత్వంలో పెన్షనర్లు గవర్నర్ ను కలవడానికి రాజభవన్ కి శాంతియుతంగా వెళ్తుంటే వృద్ధులు అని చూడకుండా అక్రమంగా అరెస్టు చేయటం శోచనీయమని వారు విమర్శించారు .అనేకమంది పెన్షనర్లను హైదరాబాద్ వెళ్లకుండా అక్రమంగా స్థానిక పోలీస్ స్టేషన్లో అరెస్టులు చేయటం ప్రభుత్వానికి మంచిది కాదని వారు వివరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే ఏకకాలంలో నిధులు విడుదల చేయాలని, అలాగే అరెస్టు అయిన వారిని వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు అంబటి శాంతయ్య, ఎండి రహముద్దీన్, పొన్నం రామచంద్ర రావు తదితరులు పాల్గొన్నారు.

**ఫిబ్రవరి (05) సి కె న్యూస్ అబ్దుల్లా ఉస్మాన్ నారాయణఖేడ్ జిల్లా సంగారెడ్డి.**
నారాయణఖేడ్ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా పట్టణంలోని 7వ, 12వ, 13వ వార్డుల్లో ఘా×వీ×వీ పార్టీకి ప్రజల నుండి విశేషమైన ఆదరణ లభిస్తున్నట్లు కనిపిస్తోంది. ప్రతి వీధి, ప్రతి బస్తీలో ప్రజలు ఘా×వీ×వీ అభ్యర్థులకు మద్దతుగా నిలుస్తూ, విజయం సాధించేందుకు సిద్ధంగా ఉన్నారని పార్టీ నాయకులు తెలిపారు.




ఈ సందర్భంగా ఘా×వీ×వీ నాయకుడు షైఖ్ ఫయాజ్ మాట్లాడుతూ, "ప్రజలకు అందించిన సేవలు, అభివృద్ధి పనులు, మరియు విశ్వాసమే మా బలం. 7వ, 12వ, 13వ వార్డుల్లో ఘా×వీ×వీ విజయం ఖాయం. ప్రజల ఆశీస్సులతో ఘన విజయాన్ని సాధిస్తాం" అని విశ్వాసం వ్యక్తం చేశారు.

అలాగే స్థానికులు కూడా ఘా×వీ×వీ పట్ల తమ మద్దతును ప్రకటిస్తూ, అభివృద్ధి కోసం ఘా×వీ×వీకు ఓటు వేయాలని కోరుతున్నారు. రాబోయే పోలింగ్ రోజున గాలిపటం గుర్తుకు ఓటు వేసి ఘా×వీ×వీ అభ్యర్థులను గెలిపించాలని పార్టీ నాయకులు ప్రజలకు పిలుపునిచ్చారు.

నారాయణఖేడ్ పట్టణంలో ఘా×వీ×వీ తరఫున ఉత్సాహభరితమైన ప్రచారం కొనసాగుతుండగా, ఈ మూడు వార్డుల్లో పార్టీకి విజయావకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

# ఉప్పల్ డివిజన్ కు భారీగా నిధులు



**రూ.4కోట్ల 72 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం**

**కాలనీల వాసులకు ప్రొసీడింగ్స్ అందచేసిన మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి**

**సీకే న్యూస్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్ :**ఉప్పల్ డివిజన్ కు మరో సారి భారీగా నిధులను రాబట్టినట్టుగా ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి. పేర్కొన్నారు. జీహెచ్ఎంసీ లోనే ఉప్పల్ డివిజన్ ను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషిచేస్తున్నట్టుగాచెప్పారు. రామంతాపూర్ చర్చి కాలనీ,కేటీఆర్. నగర్,లక్ష్మీనారాయణ కాలనీ,శ్రీరమణ పురం కాలనీలో సీసీ రోడ్డు లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి.సీసీ రోడ్ల మరామ్మతులకు.రామంతాపూర్ కేటీఆర్ నగర్ లో రూ.1కోటి 15లక్షల తో సీసీ రోడ్డు నిర్మాణం,2)రామాంతపూర్ శ్రీరమణ పురం లో 1 కోటి 50 లక్షల తో దెబ్బతిన్న సీసీ రోడ్లు నిర్మాణం,3)రామాంతపూర్ చర్చి కాలనీ లో రూ.కోటి 18 లక్షల తో సీసీ రోడ్డు నిర్మాణం 4)లక్ష్మీనారాయణ కాలనీ లో రూ.92 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం,నిధులు మంజూరు చేయించికాలనీల.అసోసియేషన్ ప్రతినిధులకు నిధుల మంజూరు పత్రాలను రజిత పరమేశ్వర్ రెడ్డి ఆయా కాలనీవాసులకు అంద చేశారు.కార్యక్రమంలో రామంతాపూర్ లక్ష్మీనారాయణ కాలనీ,చర్చి కాలనీ,శ్రీరమణ పురం,కేటీఆర్ నగర్ కాలనీల అధ్యక్షులు ,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు

# రూ.20 కోట్లతో ఉప్పల్ నల్ల చెరువు అభివృద్ధి

- కార్పొరేటర్ రజితాపరమేశ్వర్ రెడ్డితో కలిసి చెరువును సందర్శించిన హైడ్రా కమిషనర్



**సీకే న్యూస్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్ :** ఉప్పల్ నల్ల చెరువును రూ.20 కోట్లతో అభివృద్ధి చేస్తున్నట్టుగా హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు.నల్ల చెరువును రూ.20 కోట్లతో పూర్తి స్థాయిలో సుందరీకరణ చేస్తున్నట్లుగా చెప్పారు.ఉప్పల్ నల్ల చెరువును గురువారం హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్, ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి, కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి సందర్శించారు.నల్ల చెరువులో అభివృద్ధి, సుందరీకరణ పనులను సకాలంలో పూర్తి చేయాలని ఈ సందర్భంగా కమిషనర్ రంగనాథ్ సంబంధిత అధికారులకు సూచించారు.చెరువు పరిసర ప్రాంతాలలో కబ్జాలను సైతం త్వరలోనే తొలగించనున్నట్టుగా తెలిపారు.కార్యక్రమంలో ఈగ అంజయ్య ముదిరాజ్, లింగంపల్లి రామకృష్ణ,తుమ్మల దేవిరెడ్డి,అలుగుల అనీల్ కుమార్ మంద మురళి కృష్ణ రెడ్డి,జనగాం రామకృష్ణ, సుంకు శేఖర్ రెడ్డి,గొరిగె మహేష్, అల్వాల భాస్కర్,ప్రేమ్, మహంకాళిరాజు,రమణ,ప్రతప్ రెడ్డి,రామ్ రెడ్డి,బసిరెడ్డి,నల్లవెల్లి మహేందర్, తుమ్మల రాజేందర్ రెడ్డి,ఢిల్లీ చంద్రశేఖర్ రెడ్డి,కాటపల్లి విజయకుమార్, సిఎస్ నరేష్,రంగుల శేఖర్ ముదిరాజ్, ప్రశాంత్ రెడ్డి,సత్యం,పిలకల రామ్ రెడ్డి,ఎండీ ఆఫ్జల్, రెడ్డి,మోహన్,మోహన్ నాయక్,చింతకింది శ్రీనివాస్, శివగౌడ్,రవి,హరీష్ రెడ్డి, బచ్చారాం,తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ ఇ ఒ కి సమ్మె నోటీసులు ఇచ్చిన పంచాయతీ కార్మికులు



**తల్లాడ ఫిబ్రవరి 5(సీకే న్యూస్ ప్రతినిధి విజయ్)** స్థానిక తల్లాడ మండల కేంద్రంలో తల్లాడ గ్రామపంచాయతీ సిబ్బంది మరియు కార్మికులపై కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఆర్థిక పారిశ్రామిక విధానాల వల్ల ప్రజలు కార్మికులు కార్మిక వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించిన జాతీయ కార్మిక సంఘాలు స్వతంత్ర ఫెడరేషన్లు 2026 ఫిబ్రవరి 12న జరిగే సమ్మెలో పాల్గొనాలని సిఐటియు యూనియన్ అనుబంధ కార్మికులు గురువారం సమ్మె నోటీసును తల్లాడ గ్రామపంచాయతీ ఈవో గారికి అందించారు ఈ కార్యక్రమంలో షేక్ చాంద్ పాషా, సురేందర్ రెడ్డి,వేలాద్రి,శ్రీకాంత్ శంకర్,రామకృష్ణ,దేశ ప్రసన్నకుమార్,సుజాత, ధనమ్మ శిరీష, సునీత, జ్యోతి లక్ష్మి ఎల్లారావు,బాబురావు, దారెల్లి బాబురావు మహంకాళి కృష్ణ తదితరులు పాల్గొన్నారు

# ప్లాస్టిక్ రహితంలో మల్లారం మార్గదర్శకం: సి.ఎం.ఓ ప్రవీణ్ కుమార్.



**తల్లాడ ఫిబ్రవరి 5 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ తల్లాడ:** ప్లాస్టిక్ రహిత పాఠశాలగా రూపుదిద్దుకుంటున్న మల్లారం ప్రాథమిక పాఠశాల మరెన్నో పాఠశాలలకు మార్గదర్శకమని జిల్లా విద్యాశాఖ సి.ఎం.ఓ ప్రవీణ్ కుమార్ కొనియాడారు.గురువారం తల్లాడ మండలం మల్లారం ప్రాథమిక పాఠశాలను ఆయన సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణానికి పొంచి ఉన్న ప్రమాదాన్ని దృష్టిలో పెట్టుకొని పాఠశాలను ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దేందుకు దత్తత స్వీకర్త దుగ్గిదేవర శ్రీరఘునందన్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు.పాఠశాలలో మెరుగైన మౌలిక సదుపాయాల కల్పన పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. మండలంలోని నారాయణపురం పాఠశాలలో జరుగుతున్న భవిత కేంద్ర భవన నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి ఎన్. దామోదర ప్రసాద్, హెచ్.ఎం లు జాబిశెట్టి ప్రసాదరావు, బి. హరిబాబు,కె.అనంతరాములు తదితరులు పాల్గొన్నారు.

# మధిర మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** మధిర మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 6వ వార్డ్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని శ్రీ వేమిరెడ్డి లక్ష్మి తులసి విజయాన్ని కాంక్షిస్తూ, స్థానిక శాసనసభ్యులు, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టిఆదేశాల మేరకు ప్రచారం లో పాల్గొన్న చింతకాని మండల కాంగ్రెస్ నాయకులు మరీదు రామకృష్ణ గౌడ్, కంచం కోటేశ్వరరావు, బొల్లికొండ రామారావు, పాపారావు, సంకెళ్ళ నాగేంద్రరావు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# దోమల దండయాత్రతో వణికిపోతున్న ఏన్కూరు మండలం

- పారిశుద్ధ్యం మరిచిన పాలన - ప్రజల ప్రాణాలతో ఆట
- అధికారుల నిర్లక్ష్యంపై మండిపడుతున్న ప్రజలు వెంటనే నివారణ చర్యలు చేపట్టాలని డిమాండ్





**సీకే న్యూస్ ప్రతినిధి ఇస్లావత్ నరసింహ ఏన్కూరు ఫిబ్రవరి 06 2026:** ఏన్కూరు మండలంలో దోమల బెడద రోజురోజుకూ తీవ్రరూపం దాల్చుతూ ప్రజలను ఆందోళనకు గురిచేస్తోంది. గ్రామాల్లో పారిశుద్ధ్యం పూర్తిగా నిర్లక్ష్యానికి గురవడంతో చెత్త కుప్పలు, నిల్వ నీరు పెరిగి దోమలు విపరీతంగా వ్యాపిస్తున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సాయంత్రం అయ్యేసరికి ప్రజలు ఇళ్ల బయటకు రావడానికి భయపడే పరిస్థితి నెలకొంది.

మండలంలోని పలు గ్రామాల్లో డ్రైనేజీలు మూసుకుపోయి మురుగునీరు నిల్వ ఉండటం, కాలువలు శుభ్రం చేయకపోవడం, చెత్తను సకాలంలో తరలించకపోవడం వల్ల దోమల సమస్య మరింత తీవ్రమైంది. దోమల కారణంగా వైరల్ జ్వరాలు, డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు రాత్రి వేళల్లో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్థులు చెబుతున్నారు.

ఇంతటి సమస్య ఉన్నప్పటికీ మండల అధికారులు, సర్పంచులు, పంచాయితీ కార్యదర్శులు ఎవరు కూడా పట్టించుకోవడం లేదని ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టాల్సిన బాధ్యత ఉన్నా అధికారులు కేవలం పేరుకే సమావేశాలు నిర్వహిస్తూ సమస్యలను విస్మరిస్తున్నారని ఆరోపిస్తున్నారు. గ్రామాల్లో ఫాగింగ్ నిర్వహించకపోవడం, బ్లీచింగ్ పౌడర్ చల్లకపోవడం, చెత్తను తొలగించకపోవడం వల్ల ప్రజలు దోమల దాడితో ఇబ్బందులు పడుతున్నారని అంటున్నారు. పలుమార్లు అధికారులకు ఫిర్యాదులు చేసినా స్పందన లేకపోవడంతో ప్రజలు నిరాశకు గురవుతున్నారు. పంచాయితీ స్థాయిలో సకాలంలో పారిశుద్ధ్య పనులు జరగకపోవడం వల్ల పరిస్థితి రోజురోజుకూ అధ్వాన్నంగా మారుతోందని స్థానికులు చెబుతున్నారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శించడం బాధాకరమని మండిపడుతున్నారు.

ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి డ్రైనేజీలను శుభ్రం చేయడం, నిల్వ నీటిని తొలగించడం, ఫాగింగ్ నిర్వహించడం, బ్లీచింగ్ పౌడర్ చల్లడం, చెత్తను తరలించడం వంటి చర్యలు వెంటనే చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. సమస్యను నిర్లక్ష్యం చేస్తే పెద్దఎత్తున వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని హెచ్చరిస్తూ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు కోరుతున్నారు.

# పోలోజు తిరపతమ్మ కి నివాళులర్పించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ఆడపానిల్ చౌదరి



**తల్లాడ ఫిబ్రవరి 5 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్:** తల్లాడ మండలం నూతనకల్ గ్రామం లో కీ. శే. పోలోజు తిరుపతమ్మ ఇటీవల మరణించారు. గురువారం ఆమె కు దశదిన కర్మ నూతనకల్ గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు అడపా అనిల్ చౌదరి పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కాంగ్రెస్ పార్టీ నాయకులు తెనాలి సత్యం వైస్ ప్రెసిడెంట్ వీరబాబు ముదిరాజ్. తోట శ్రీకాంత్ పోలోజ్ నరేష్ సురేష్ వినయ్. తదితరులు పాల్గొన్నారు

# అందరి పార్టీ కాంగ్రెస్ పార్టీ

- కాంగ్రెస్ పార్టీ మాత్రమే అభివృద్ధిని అందించగలదు
- తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి, కేశంపేట మండల మాజీ జడ్పీటీసీ



**సి కే న్యూస్ షాద్ నగర్:ఫిబ్రవరి 5:** షాద్ నగర్ మున్సిపల్ 28వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కాటం భాగ్యలక్ష్మి గెలుపే లక్ష్యంగా జోరుగా ఎన్నికల ప్రచారం. ఈ సందర్భంగా వార్డు వ్యాప్తంగా ఇంటింటి ప్రచారాన్ని కొనసాగించారు.

వార్డులోని వివిధ కాలనీల్లో పర్యటించి ప్రజలతో మమేకమై మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షానే నిలుస్తుందని, ప్రజల విశ్వాసమే తమకు అసలైన బలమని వారు స్పష్టం చేశారు. 28వ వార్డు సమగ్ర అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు.

ఈ సందర్భంగా తాగునీటి సమస్య, డ్రైనేజ్, రోడ్ల అభివృద్ధి, పారిశుధ్యం, పేదల సంక్షేమం వంటి మౌలిక అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని హామీ ఇచ్చారు. కాలనీ వాసులు ఎదుర్కొంటున్న సమస్యలకు ప్రాధాన్యత ఇస్తూ దశలవారీగా పరిష్కారాలు చూపుతామని పేర్కొన్నారు. ఈ ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు అలీం సఖిబ్, కబీర్ అహ్మద్, జాఫర్ ఖాన్, దేవయ్య, కత్తి చంద్రశేఖర్ అప్ప, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు అనసూయమ్మ, మహిళా కాంగ్రెస్ నాయకురాలు రజిత, రవి, మాజీ ఎంపీటీసీ చంద్రపాల్ రెడ్డి, వీర్లపల్లి మాజీ సర్పంచ్ నర్సింలు,విఘ్నేష్ రెడ్డి, బీసీ సేన నాయకులు జలజ, శ్రవంతి రాజ్, మరియు కాలనీవాసులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో పాటు కాలనీ మహిళలు, యువత, పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ మద్దతు తెలిపారు.

# స్వతంత్రుల ముసుగులో వస్తే నమ్మకండి!

- అధికారం లేని ప్రత్యర్థులతో అభివృద్ధి సాధ్యమా?
- 'శీనన్న మనిషిని' అని చెప్పుకుంటే బుద్ధి చెప్పండి
- అధికారం మనది.. అభివృద్ధి చేసేది మనమే : మంత్రి పొంగులేటి

**సికె న్యూస్ ప్రతినిధి కొత్తగూడెం :** "ఎన్నికల వేళ స్వతంత్రుల ముసుగులో వచ్చే కొత్త అవతారాలను నమ్మవద్దు.. 'నాకు శీనన్న తెలుసు, ఆయనకు నేను సన్నిహితుడిని' అంటూ మీ ముందుకు వచ్చే వారు ఎవరికీ దగ్గర కాదు" అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం పలు డివిజన్లలో నిర్వహించిన రోడ్ షోలలో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు. రాజకీయ లబ్ధి కోసం సొంత మనుషులమని చెప్పుకునే వారి పట్ల కార్యకర్తలు, ఓటర్లు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.

అధికారం లేని వారికి ఓటెందుకు?

ప్రతిపక్షాల తీరును ఎండగడుతూ.. "ప్రభుత్వం మనది, అధికారం మనది. అభివృద్ధి చేసే సత్తా కూడా మనకే ఉంది. కనీసం అధికారం చేతిలో లేని ప్రత్యర్థులు ప్రజలకు ఏం చేస్తారు? వారు ఏ విధంగా అభివృద్ధిని తీసుకువస్తారు?" అని అన్నారు. అభివృద్ధి చేయాలన్నా, నిధులు తేవాలన్నా అది అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వానికే సాధ్యమని స్పష్టం చేశారు.



ఇండ్లు ఇచ్చేది నేనే.. పట్టాలు ఇచ్చేది నేనే!

గృహ నిర్మాణం, రెవెన్యూ శాఖలు తన వద్దే ఉన్నాయని గుర్తు చేస్తూ, ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇచ్చే అధికారం తనకు ఉందని పొంగులేటి పేర్కొన్నారు. ఏప్రిల్ నుంచి మరో విడత ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ప్రారంభిస్తామని, అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. అధికారం మన దగ్గర ఉన్నప్పుడు ప్రత్యర్థుల మాటలకు తావులేదని కార్యకర్తల్లో ఉత్సాహం నింపారు.

సైనికుల్లా కదలండి..

కాంగ్రెస్ – సీపీఎం కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు. ఒక్కో కార్యకర్త రేవంత్ రెడ్డిలా, పొంగులేటిలా మారి విపక్షాల కుట్రలను తిప్పికొట్టాలని కోరారు. స్వతంత్రుల ముసుగులో వస్తున్న మోసకారి శక్తులకు ఈ నెల 11న జరిగే ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెప్పి, కొత్తగూడెంపై హస్తం జెండా ఎగురవేయాలని మంత్రి పిలుపునిచ్చారు.

# నేడు ఉచిత కంటి శిబిరం సద్వినియోగం చేసుకోండి..

- గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు..



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని మండల పరిధిలోని నేడు తిరుమలాపురం గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఖమ్మం అక్షయ కంటి ఆసుపత్రి నుండి ఉదయం 9 గంటలకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి, డాక్టర్ సలహా మేరకు కంటి సమస్య గుర్తించిన వారికి మందులు, కంటి అద్దాలు పరికరాలు కొంతనగదు చెల్లించిన వారికి ఇస్తారు. ఈ చక్కటి అవకాశం గ్రామస్తులందరూ సద్వినియోగం చేసుకోవాలని గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు గ్రామ ప్రజలను విజ్ఞప్తి కోరారు.

# నిరుపేదలందరికీ సంక్షేమ ఫలాలు...

ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి



**పెబ్బేరు ఫిబ్రవరి05 (సి కే న్యూస్)** కాంగ్రెస్ పాలనలో నిరుపేదలందరికీ సంక్షేమ ఫలాలు అందుతున్నాయని, మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఆశీర్వదించాలని ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి ప్రజలను కోరారు. గురువారం పెబ్బేరు మున్సిపాలిటీ కేంద్రంలోని వార్డులో అభ్యర్థులను వెంటబెట్టుకుని ప్రచారం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే.. పేదలకు రూ.5 లక్షలతో ఇందిరమ్మ ఇళ్లు.. రేషన్ కార్డులతో పాటు ప్రతి పేదవాడికి సన్నబియ్యం అందజేస్తున్నామని తెలిపారు. గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ వల్ల ఒరిగిందేమీ లేదని అన్నారు. పెబ్బేరు మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎగురవేసేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని చిన్నారెడ్డి కోరారు.కార్యక్రమంలో మాజీ డీసీసీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్, ఎల్లారెడ్డి,బూరమోని రాములు యాదవ్,మాజీ ఎంపీటీసీ మన్యం,కృపాకర్ రెడ్డి,చంద్రశేఖర్,మహేశ్వర్ రెడ్డి,ఈశ్వర్ రెడ్డి, గంధం సునిల్ తదితరులు పాల్గొన్నారు

## లేఔట్ అనుమతుల జారీలో నిబంధనలు కట్టుదిట్టంగా పాటించాలి....

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- లేఔట్ అనుమతికి అప్రోచ్ రోడ్డు నిర్మాణం తప్పనిసరి
- వాటర్ బాడీస్ ఎఫ్.టి.ఎల్., బఫర్ జోన్ లలో ఎటువంటి అనుమతులు ఇవ్వవద్దు
- జిల్లా స్థాయి లేఔట్ కమిటీ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, ఫిబ్రవరి -06:** లేఔట్ అనుమతుల జారీలో నిబంధనలను కట్టుదిట్టంగా పాటించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.

జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ ప్రజ్ఞా సమావేశ మందిరంలో జిల్లా స్థాయి లేఔట్ కమిటీ సమావేశంలో మునిసిపల్ కార్పోరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య తో కలిసి పాల్గొన్నారు.

పెండింగ్ ఉన్న లేఔట్ అనుమతులపై కలెక్టర్ సంబంధిత రెవెన్యూ, ఇరిగేషన్, ఇతర లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో సుదీర్ఘంగా చర్చించి, ప్రతి లే అవుట్ దరఖాస్తుకు సంబంధించి సంబంధిత శాఖల నుంచి రిమార్క్స్, అభ్యంతరాలను అడిగి తెలుసుకొని పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 12 డ్రాఫ్ట్ లేఔట్, 4 ఫైనల్ లేఔట్ లను కమిటీ పరిశీలించిందని అన్నారు. లేఔట్ అనుమతులను మంజూరు చేసే సమయంలో తప్పనిసరిగా ఎటువంటి వాటర్ బాడి ఎఫ్.టి.ఎల్., బఫర్ జోన్ పరిధిలో రాకుండా జాగ్రత్త పడాలని అన్నారు.

లేఔట్ లో అప్రోచ్ రోడ్డు 18 మీటర్లు ఉండాలని అన్నారు. రోడ్డు నిర్మాణానికి అవసరమైన మేర భూమి లే ఔట్ లో కేటాయింపులు జరిగేలా అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు. లేఔట్ ప్రాంతం నీటి వనరులు, నీటి ప్రవాహాలకు నిర్దేశించిన దూరంలో ఉండాలని, ఎఫ్.టి.ఎల్, బఫర్ జోన్ లలో అనుమతులు జారీ చేయడం కుదరదని కలెక్టర్ స్పష్టం చేశారు.

ఏడి సర్వే ల్యాండ్ రికార్డ్స్, మండల సర్వేయర్, ఆర్డిఓ లు సంయుక్తంగా లేఔట్ దరఖాస్తును చుట్టు పక్కల సర్వే నెంబర్లను పరిశీలించి రిపోర్ట్ అందించాలని అన్నారు.

లేఔట్ ప్రాంతంలో గతంలో ఏమైనా నీటి వనరులు ఉన్నాయా అని సంబంధిత అధికారులు క్షుణ్ణంగా సాంకేతికతను వినియోగిస్తూ పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు. లేఔట్ ఆమోద ప్రక్రియ పారదర్శకంగా ఉండాలని, నిబంధనలకు లోబడి మాత్రమే అనుమతులు జారీ చేయాలని, మనం జారీ చేసిన అనుమతుల నిబంధనలను అభివృద్ధి సమయంలో పాటిస్తున్నారు లేదో పర్యవేక్షణ ఉండాలని కలెక్టర్ తెలిపారు.

ఈ సమావేశంలో ఎస్.డి.సి. ఎం. రాజేశ్వరి, ఆర్ అండ్ బి ఎస్ఈ యాకోబు, పి ఆర్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, ఎన్పిడిసిఎల్ ఎస్ఈ. శ్రీనివాసా చారి, డిస్ట్రిక్ట్ టౌన్ కంట్రీ ప్లానింగ్ అధికారి, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి రాజేందర్, ఏదులాపురం టౌన్ ప్లానింగ్ అధికారి, ఈఈ ఇరిగేషన్ శ్రీనివాస రెడ్డి, డీఈ ఇరిగేషన్ కే. రాజేష్, తహసీల్దార్లు రాంప్రసాద్, సైదులు, శ్వేత, అరుణ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 12న జరిగే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి




**సీ కే న్యూస్ ప్రతినిధి,** అఖిల భారత కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఫిబ్రవరి 12న జరిగే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండిలి

ఏఐటియుసి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్ పిలుపు

నాలుగు లేబర్ కోడ్ లను వ్యతిరేకిస్తూ ఫిబ్రవరి 12న దేశ వ్యాప్త జరుగుతున్న సార్వత్రిక లికార్మిక సమ్మెను విజయవంతం చేయాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్ గోడపత్రికలను విడుదల చేశారు ఈ సందర్భంగా ఆయనమాట్లాడారు

నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లోకి మార్చి చట్టాలను నిర్వీర్యం చేయడానికి వ్యతిరేకిస్తూ దేశంలోని అఖిలభారత కార్మిక సంఘాలు అన్ని కలిసి ఐక్యంగా ఈ సమ్మెకు పిలుపునివ్వడం జరిగిందని ఆయన తెలిపారు

వ్యవసాయ నల్ల చట్టాలను తెచ్చి వ్యవసాయ రైతులు తీవ్రంగా దెబ్బతీసిన మోడీ ప్రభుత్వం విద్యుత్తు నూతన చట్టాలతో వినియోగదారులపై ప్రజలపై తీవ్రమైన భారాలు మోపడాని కార్మిక సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు ఆయన తెలిపారు

దేశంలో రోజురోజుకు నిరుద్యోగం పెరిగిపోతున్న అరికట్టడానికి కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దారుణమని ఆయన విమర్శించారు

దేశంలో కార్పొరేటు పెట్టుబడిదారుల దోపిడీ అధికమైందని అన్నారు యావత్ కార్మిక వర్గము

ఫిబ్రవరి 12న జరిగే సమ్మెలో కార్మికులు రైతులు వ్యవసాయ కార్మికులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని గన్నార రమేష్ పిలుపునిచ్చారు

వాల్ పోస్టర్ విడుదల కార్యక్రమంలో జిల్లా ఆఫీస్ బేరర్స్ సంఘీ ఏలేందర్ ఉప్పుల రవి తాళ్లపల్లి జాన్ పాల్ బొట్ల శ్రీనివాస్ జిల్లా నాయకులు ఏం శంకర్ బస్కర్ల సతీష్ మధుసూదనా చారి భవితవ్య కుమార్ సాయిలు తదితరులు పాల్గొన్నారు

## పేదోడి ఇల్లు కంటే 'కాళేశ్వరం' కమిషన్లే ముఖ్యం అనుకున్నారు..!

### గత పాలకులపై అశ్వారావుపేట మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో మంత్రి పొంగులేటి నిప్పులు



**సికె న్యూస్ ప్రతినిధి అశ్వారావుపేట :** మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా అశ్వారావుపేటలో గురువారం నిర్వహించిన భారీ రోడ్ షోలో తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రతిపక్షాలపై విమర్శనాస్త్రాలు సంధించారు. గత పదేళ్ల పాలనలో పేదవాడి సొంతింటి కలను కేసీఆర్ ప్రభుత్వం తుంగలో తొక్కిందని, కమిషన్ల కోసమే ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇచ్చారని ఆయన మండిపడ్డారు.

కమిషన్ల కక్కుర్తితోనే ఇళ్ల నిర్మాణం నిర్లక్ష్యం!

ప్రచార సభల్లో మంత్రి మాట్లాడుతూ... "గత పాలకులు పేదవాడి ఆత్మగౌరవమైన ఇల్లు కట్టించడం కంటే, తమ జేబులు నింపుకోవడానికే మొగ్గు చూపారు. పేదవాడికి ఇల్లు కట్టిస్తే కమిషన్లు రావని, లక్షల కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా వచ్చే వేల కోట్ల కమిషన్ల కోసమే ప్రాధాన్యత ఇచ్చారు" అని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ఏడాదిలోనే 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసిందని, అందులో అశ్వారావుపేటకే 4,500 ఇళ్లు కేటాయించినట్లు గుర్తుచేశారు.

దొరల పాలన వర్సెస్ పేదల పాలన

నాడు వరి వేస్తే ఉరే అన్న దొరల పాలన చూశాం.. నేడు రైతును రాజును చేస్తున్న ఇందిరమ్మ పాలన చూస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. గత ప్రభుత్వం రైతులకు బేడీలు వేస్తే, తాము అధికారంలోకి వచ్చిన 9 నెలల్లోనే 21 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేసి చిత్తశుద్ధిని నిరూపించుకున్నామన్నారు.

ప్రతిపక్షాలకు డిపాజిట్లు కూడా దక్కవు!

అశ్వారావుపేట అభివృద్ధిని విస్మరించిన వారికి ఈ ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమని మంత్రి హెచ్చరించారు. రూ. 230 కోట్లతో నియోజకవర్గాన్ని మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతున్నామని హామీ ఇచ్చారు. సర్వే నంబర్ 911, 1228 వంటి దశాబ్దాల నాటి భూ సమస్యలను పరిష్కరించే బాధ్యత రెవెన్యూ మంత్రిగా తానే స్వయంగా తీసుకుంటానని హామీ ఇచ్చారు.

మొన్నటి ఫలితాలే రిపీట్ అవుతాయి...

అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రానికే 'తీపి కబురు' అందించిన అశ్వారావుపేట, ఇప్పుడు మున్సిపల్ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ ప్రభంజనానికి నాంది పలకబోతోందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అభ్యర్థులను, మిత్రపక్షమైన సీపీఐ(ఎం) అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించి, ప్రతిపక్షాలకు రాజకీయ సమాధి కట్టాలని పిలుపునిచ్చారు.

## కాంగ్రెస్ ప్రచార హోరు.. ఏదులాపురంలో విజయమే లక్ష్యం!

**సికె న్యూస్ ప్రతినిధి :** ఏదులాపురం : మున్సిపల్ ఎన్నికల పోరులో కాంగ్రెస్ పార్టీ తన ప్రచారాన్ని ముమ్మరం చేసింది. గురువారం సాయంత్రం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 23, 30వ వార్డుల్లో పార్టీ రాష్ట్రనేత పొంగులేటి ప్రసాద్‌రెడ్డి నేతృత్వంలో సాగిన ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించింది.

హోరెత్తిన రోడ్ షో.. అభ్యర్థులకు బ్రహ్మరథం

23వ వార్డు అభ్యర్థిని పోకబత్తిని అనిత, 30వ వార్డు అభ్యర్థిని కొట్టం శిరీష గెలుపును ఆకాంక్షిస్తూ సత్యనారాయణపురం, వరంగల్ క్రాస్ రోడ్డు సెంటర్లలో భారీ రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసాద్‌రెడ్డి గడపగడపకూ వెళ్లి ఓటర్లను పలకరించారు. మహిళలు అడుగడుగునా మంగళహారతులతో అభ్యర్థులకు ఘనస్వాగతం పలికారు.

అభివృద్ధే మా నినాదం : పొంగులేటి ప్రసాద్‌రెడ్డి

ప్రచారంలో ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ రెండేళ్ల కాలంలోనే అనేక ప్రజాహిత నిర్ణయాలు తీసుకుందని గుర్తుచేశారు. మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధి చెందాలంటే హస్తం అభ్యర్థులను గెలిపించుకోవాలని ఆయన కోరారు. "అధికార పార్టీ అభ్యర్థుల విజయంతోనే పట్టణాల్లో మౌలిక వసతుల కల్పన, పేదలకు సంక్షేమ ఫలాలు వేగంగా అందుతాయి" అని ఆయన స్పష్టం చేశారు



## ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజల అవసరాలకు అనుగుణంగా వసతులు మెరుగుపరచాలి ....




- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలి
- ఫిబ్రవరి నెలాఖరుకు సీవరేజ్, టాయిలెట్స్ నిర్మాణ పనులు పూర్తి చేయాలి
- ఔట్ పేషెంట్ సేవలు మెరుగ్గా అందించేందుకు ముగ్గురు డేటా ఎంట్రీ ఆపరేటర్ల నియామకం
- 7 రోజుల వ్యవధిలో లిఫ్ట్ మరమ్మత్తు పూర్తి చేయాలి
- మార్చి 15 నాటికి ఎస్.టి.పి. నిర్మాణం పూర్తి
- ఎఫ్.ఆర్.ఎస్. విధానంలో ఆసుపత్రి సిబ్బంది హాజరు
- ఖమ్మం జనరల్ ఆసుపత్రి పని తీరు, పెండింగ్ పనులపై వివిధ విభాగాల వైద్యులు, అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, ఫిబ్రవరి -06:** ఖమ్మం జనరల్ ఆసుపత్రి ద్వారా రోగులకు మెరుగైన వైద్య సేవలందిస్తూ, ఆసుపత్రిలో ప్రజల అవసరాలకు అనుగుణంగా వసతులు మెరుగుపరచాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.

జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని ప్రజ్ఞ మీటింగ్ హాల్ లో గురువారం ఖమ్మం జనరల్ ఆసుపత్రి పని తీరు, ఆసుపత్రిలో ఉన్న పెండింగ్ అభివృద్ధి పనులపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి ఆసుపత్రి వైద్య అధికారులు, మున్సిపల్, మిషన్ భగీరథ, సంబంధిత అధికారులతో సమీక్షించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రజల అవసరాలకు అనుగుణంగా ఖమ్మం ఆసుపత్రిలో వసతులు మెరుగుపరచాల్సిన అవసరం ఉందని అన్నారు. ఆసుపత్రిలో పారిశుధ్య నిర్వహణ సిబ్బంది, వైద్యులు అందుబాటులో ఉండటం లేదని, ఫిర్యాదులు వస్తున్నాయని, ఈ పద్ధతిలో వెంటనే మార్పు రావాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

రెండు వారాలకు ఒకసారి ఆసుపత్రి పని తీరుపై ఖమ్మం మున్సిపల్ కమీషనర్ రివ్యూ నిర్వహించాలని అన్నారు. ఆసుపత్రిలోని 10 స్పెషల్ రూమ్ మరమ్మత్తు పనులు మునిసిపల్ కార్పోరేషన్ ద్వారా చేపట్టి 15 రోజులలో పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.

ఎమర్జెన్సీ సమయంలో వినియోగించేందుకు జిజిహెచ్ వద్ద 5 లక్షల రూపాయలు నిరంతరం అందుబాటులో పెడతామని, ఏ విభాగంలో నైనా వైద్య పరికరాలు, యంత్రాలు అవసరం ఉంటే, వెంటనే కొనుగోలు చేయాలని, ఆసుపత్రిలో కోటి 65 లక్షలతో చేపట్టిన టాయిలెట్స్ లను రాబోయే నెల రోజుల వ్యవధిలో 100 శాతం పూర్తి చేసి, టాయిలెట్స్ నిర్మాణంతో పాటు వాటి నిర్వహణకు కూడా చర్యలు తీసుకోవాలన్నారు.

ఆసుపత్రిలో ఆర్.ఎం.ఓ. లను నియమించి పాలన వ్యవహారాలు వారికి అప్పగించాలని కలెక్టర్ సూచించారు. ఎం.సి.హెచ్. లోని సీవర్ లైన్స్, టాయిలెట్స్ పనులు ఫిబ్రవరి నెలాఖరు వరకు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఆసుపత్రి ముందు ఉన్న ఖాళీ స్థలంలో ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలని కలెక్టర్ తెలిపారు.

ఓపి రిజిస్ట్రేషన్ కోసం ప్రత్యేక బ్లాక్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. ఓపి కోసం 3 డేటా ఎంట్రీ ఆపరేటర్ లను తాత్కాలిక ప్రాతిపదికన నియమించాలని కలెక్టర్ ఆదేశించారు. ఆసుపత్రిలో లిఫ్ట్ మరమ్మత్తు పనులు పూర్తి కాకపోవడం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేసి, 7 రోజుల్లో లిఫ్ట్ పని చేయాలన్నారు.

ఆసుపత్రి అవసరాల కోసం ప్రస్తుత వాటర్ సంప్ సరిపోవడం లేదని, మరో 200 కేఎల్ సామర్థ్యంతో కూడిన సంప్ నిర్మించాలని అన్నారు. వర్షా కాలం ముందే ఆసుపత్రి భవనం నుండి ఎక్కడా వాటర్ లీకేజి కాకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. ఎస్.టీ.పి. పెండింగ్ నిర్మాణ పనులను మరొక కాంట్రాక్టర్ తో చేపట్టి మార్చి 15 నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

ఆసుపత్రిలో అవసరమైన ఫైర్ సేఫ్టీ పనులు, సిసి కెమెరాల ఏర్పాటు మార్చి 15 నాటికి ఏర్పాటు చేయాలని కలెక్టర్ మున్సిపల్ కమీషనర్ కు సూచించారు. ఆసుపత్రి వద్ద రోడ్డు పై స్పీడ్ బ్రేకర్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, అవసరమైన భద్రత ఏర్పాట్లు ఉండాలన్నారు. ఆసుపత్రిలో అవసరమైన అంతర్గత రోడ్లు, ఫుట్ పాత్ తో సహా నిర్మాణ పనులు చేపట్టి నెలాఖరు వరకు పూర్తి చేయాలని అన్నారు.

నెలకు 55 లక్షలు ఖర్చు చేస్తున్నప్పటికీ ఆసుపత్రిలో ఆశించిన స్థాయిలో పారిశుద్ధ్యం ఉండటం లేదని కలెక్టర్ అన్నారు. పారిశుద్ధ్య పని తీరు సరిగ్గా లేదంటూ సంబంధిత ఏజెన్సీలకు నోటీసు జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పారిశుద్ధ్యం పని తీరు ఇంప్రూవ్ కాని పక్షంలో సదరు ఏజెన్సీ రద్దు చేయాలని డీఎంఈకు లేఖ రాయాలని అన్నారు.

ఆసుపత్రిలో ఎఫ్.ఆర్.ఎస్. విధానంలో పారిశుద్ధ్య సిబ్బంది హాజరు నమోదయ్యేలా వ్యవస్థ ఏర్పాటు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎఫ్.ఆర్.ఎస్. హాజరు రిపోర్ట్ ఆధారంగా పారిశుద్ధ్య సిబ్బందికి సంబంధించి జీతాలు చెల్లింపు చేయాలని అన్నారు. బయో మెడికల్ వేస్ట్ డిస్పోజల్ కోసం అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు.

ఫిబ్రవరి 11 నాటికి బయో మెడికల్ ఇంజనీర్ తాత్కాలికంగా నియామకం చేపట్టాలని, ఆసుపత్రి కోసం అవసరమైన సామాగ్రి కొనుగోలుకు అందించిన ప్రతిపాదనలు ఫాలో అప్ చేస్తూ త్వరగా ఆసుపత్రికి చేరేలా చూడాలని, టిఫ్ఫా స్కానింగ్ ప్రభుత్వ ఆసుపత్రిలో చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. గత 3 నెలలుగా జనరల్ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య తగ్గుతుందని అన్నారు. అత్యంత క్లిష్టమైన హై రిస్క్ కేసులను గాంధీ ఆసుపత్రికి రిఫర్ చేసిన తర్వాత ఆ కేసులను ఫాలో అప్ చేయాలన్నారు.

ఈ సమావేశంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. నరేందర్, వైద్య శాఖ ఇఇ ఉమామహేశ్వర రావు, మునిసిపల్ సహాయ కమిషనర్ అనిల్ కుమార్, వివిధ విభాగాల వైద్య అధికారులు, మిషన్ భగీరథ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

CK NEWS చంద్ర కాంత్ తెలుగు దినపత్రిక

# అహింసా వాది సరిహద్దు గాంధీ

మహాత్మా గాంధీజీ లాగే ఖాన్ అబ్దుల్ గఫర్ ఖాన్ అహింసా వాది. జాతిపిత గాంధీ అహింసా మార్గంలో అడుగులు వేసి బ్రిటీష్ పాలకుల గుండెల్లో రైళ్లు పరుగెత్తించిన స్వాతంత్ర్య సమరయోధుడు. అందుకే అయన సరిహద్దు గాంధీగా పేరెన్నిక గన్నాడు. ఖాన్ అబ్దుల్ గఫర్ ఖాన్.... ఈ పేరును ఈ తరానికి చెందిన చాలా మంది విని ఉండక పోవచ్చు. కాని సరిహద్దు గాంధీ అంటే కొంత మందికి అయినా గుర్తుకు రావచ్చు. పాకిస్థాన్‌లోని పంఖ్తూన్ రాష్ట్రంలో ఒక పఠాన్‌గా జన్మించాడు. “ఆయుధం పట్టుకొని యుద్ధం చేసే పఠాన్ కన్నా అహింసా మార్గమే ఆయుధంగా ధరించిన పఠాన్ ప్రమాద కరమైన వ్యక్తి” అని బ్రిటీష్ పాలకులతో అనిపించుకున్న గొప్ప ధీరుడు. “నేను ఎట్టి పరిస్థితుల్లో అహింసా మార్గాన్ని వీడను. పగ, ప్రతీకారం జోలికి వెళ్లను. నన్ను అణచివేసిన, హింసించిన వ్యక్తులను కూడా క్షమిస్తాను” అన్న ప్రతిజ్ఞతో ‘కుదాయ్ కిద్మత్ గర్’ పేరిట భారత స్వాతంత్ర్య పోరాటానికి స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేసిన శాంతి కాముకుడు సరిహద్దు గాంధీ. “బాద్షా ఖాన్” గా కూడా సరిహద్దు గాంధీ పేరుగాంచాడు. స్వాతంత్ర్య సమర యోధుడు, గాంధేయవాది. భారతరత్న పురస్కారాన్ని పొందిన తొలి భారతీయేతరుడు. “ఎర్రచొక్కాల ఉద్యమం” ప్రారంభించిన ప్రముఖుడు. ఆయన అనుచరులను “ఖుదాయీ ఖిద్మత్‌గార్” (భగవత్సేవకులు) అని పిలిచేవారు. అయన పష్తో లేదా పక్తూనిస్తాన్ కు చెందిన రాజకీయ, ధార్మిక నాయకుడు. అబ్దుల్ గఫర్ ఖాన్ భారత దేశంలో బ్రిటిష్ ఆక్రమణకు వ్యతిరేకంగా పోరాడిన స్వాతంత్ర్య యోధుడు. ‘బచా ఖాన్’ గా ప్రసిద్ధి చెందిన అయన మహాత్మా గాంధీకి చాలా సన్నిహితుడు, మిత్రుడు, ఆయన భారత దేశంలో సరిహద్దు గాంధీగా, పాకిస్తాన్లో బచా ఖాన్ గా సుపరిచితులు. జనవరి 30, 1948 న మహాత్మా గాంధీ హత్యకు 40 సంవత్సరాల తరువాత జనవరి 20, 1988 న మరణించాడు. ఇస్లాం యొక్క గొప్ప అహింసా సైనికుడు. వేలాది అహింసా పఠాన్‌ల విధేయతను పొందిన గొప్ప జాతీయవాద నాయకుడు. అబ్దుల్ గఫర్ ఖాన్ 1890 ఫిబ్రవరి 6 న నాటి అవిభక్త భారత దేశంలోని, నేటి పాకిస్తాన్లో ఉన్న వాయువ్య సరిహద్దు నగరమైన ఉత్మాన్జైలో జన్మించాడు. 1910 లో, 20 సంవత్సరాల వయస్సులో, బెచే ఉత్మాన్జై లోని ఒక మసీదులో ఒక పాఠశాలను స్థాపించాడు. 1921 లో ‘అంజుమాన్-ఇ ఇస్లా-ఇ అఫ్ఘనియా’ (ఆఫ్ఘన్ రిఫార్మ్ సొసైటీ), అలాగే 1927 లో యువత ఉద్యమమైన ‘పాక్తున్ జిర్గా’ స్థాపించాడు. మే 1928 లో, బచా ఖాన్ తీర్థయాత్ర నుండి మక్కాకు తిరిగి వచ్చిన తరువాత, పాష్టో భాషలో నెలవారీ రాజకీయ పత్రిక ‘పాక్తున్’ (పాష్తున్) ను స్థాపించాడు. భారత స్వాతంత్ర్యం కోసం ఖాన్, ఐక్య, లౌకిక, స్వతంత్ర దేశం లక్ష్యాన్ని సాధించగల ఏకైక స్థిరమైన మార్గం... గాంధీ ‘సత్యాగ్రహం’ సూత్రాలను గట్టిగా అవలంబించడం

ద్వారా మాత్రమే, అని నిర్ధారణకు వచ్చాడు. భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమం ఊపందుకుంది. ఆయన 1920 లలో ‘ఖుదై ఖిద్మత్గర్’ (దేవుని సేవకులు) ను స్థాపించాడు.1928 లో ఖాన్ మొట్టమొదటి సారిగా మహాత్మా గాంధీని కలుసు కున్నాడు. భారత కాంగ్రెస్ పార్టీతో సంబంధం కలిగి ఉన్నాడు. అతి త్వరలో ఆయన గాంధీకి అత్యంత సన్నిహితుడు అయ్యాడు. స్వతంత్ర, అవిభక్త, లౌకిక... హిందువులు, ముస్లింలు కలిసి శాంతితో జీవించే భారతదేశం గురించి కలలు కన్నాడు.1931 లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి వరించినా, “నేను ఒక సాధారణ సైనికుడిని, ఖుదై ఖిద్మత్గర్... అల్లా సేవకునిగా మాత్రమే నేను సేవ చేయాలను కుంటున్నాను” అని చెప్పి సున్నితంగా తిరస్కరించాడు. అయన చాలాకాలం కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీలో సభ్యుడిగా మాత్రం ఉన్నాడు. భారత భూభాగంలో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా మహాత్మా గాంధీ పోరాడు తుండగా, అప్పటి వాయువ్య సరిహద్దు ప్రావిన్స్ అని పిలువబడే ఇప్పుడు ఆఫ్ఘనిస్తాన్లో భాగమైన ఆ దేశంలోని వాయువ్య ప్రాంతంలో లక్ష మందిని తుపాకులు వాడడానికి, బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా అహింసాత్మకంగా పోరాడడానికి ప్రతిజ్ఞ చేయడానికి ఒప్పించాడు. ఆ సైన్యాన్ని అల్లాహ్ సేవకులు ఖుదై ఖిద్మత్గర్ అని పిలిచాడు. లక్ష మంది ముస్లింలు అయన “ఖుదై ఖిద్మత్గర్” లేదా “అల్లాహ్ యొక్క సేవకులు” ఉద్యమంలో చేరారు. మహాత్మా గాంధీ తత్వాన్ని అనుసరించాల్సిన అవసరాన్ని ఖాన్ వారికి వివరించి ఒప్పించాడు. బ్రిటీష్ పాలన ముగిసిన తరువాత భారత దేశాన్ని విభజించ కూడదని డిమాండ్ చేయడం ద్వారా, ఖాన్ ముస్లింలలో చాలా మందికి శత్రువుగా మారాడు. తన ప్రజల హక్కుల కోసం నిరంతరం ఆయుధాలు ఎత్తకుండా కష్టపడ్డాడు. గాంధీ మాదిరిగానే, గఫర్ ఖాన్ తన ప్రజల అభ్యున్నతి స్వాతంత్ర్య సాధన ద్వారానే సాధ్య మని నిజాయితీగా నమ్మాడు. ఖాన్ ప్రావిన్స్ లో పాఠశాలలను తెరిచాడు. మహిళలను సమాజ ప్రధాన స్రవంతిలోకి తీసుకు రావడానికి కృషి చేశాడు. తన అహింసా సైనికులను రోజుకు కనీసం రెండు గంటల సామాజిక పని చేయమని ప్రోత్సహించాడు.భారత విభజనకు తీవ్రంగా వ్యతిరేకించిన ఆయన భారత రాజకీయ నాయకులతో కలసి స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నాడు. భారతదేశ రాజకీయ నాయకులతో మరీ ముఖ్యంగా గాంధీ నెహ్రూ, కాంగ్రెస్ పార్టీతో కలసి పోరాటం సలిపాడు. సరిహద్దు ప్రాంతపు ముస్లిం లీడర్లు, ఆయన ముస్లింల ద్రోహి అని 1946 లో హత్యా ప్రయత్నం చేసారు.మొదటి నుంచి దేశ విభజనను వ్యతిరేకిస్తూ వచ్చిన ఖాన్ చివరకు నిర్ణయాన్ని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీకే వదిలేశాడు. ఆ సమావేశం అత్యధిక మెజారిటీతో దేశ విభజన తీర్మానాన్ని ఆమోదించింది. ఆ సమావేశంలో గఫర్ ఖాన్‌తో పాటు మహాత్మాగాంధీ, రామ్ మనోహర్ లోహియా, జయప్రకాష్ నారాయణ్‌లు పాల్గొనలేదు.

‘మీకు అండగా నిలబడ్డాం. మీతో పాటు పఠాన్లు దేశ స్వాతంత్ర్యం కోసం ఎన్నో త్యాగాలు చేశారు. సరిహద్దు ప్రాంత వాసులకు ద్వేషిగా మారాడు. దేశ విభజన ఆగలేదు. అబ్దుల్ గఫార్ ఖాన్ పరిస్థితి అగమ్యగోచరమయ్యింది. బాద్షా ఖాన్, అనుయాయులు, భారత పాకిస్తాన్ నాయకులు తీవ్రంగా ద్రోహం చేశారని భావించారు. కాంగ్రెస్ పార్టీని, భారత రాజకీయ నాయకులను ఉద్దేశించి బాద్షాహ్ ఖాన్ అన్న ఆఖరి మాటలు, “మీరు మమ్మల్ని తోడేళ్ళ ముందు విసిరేసారు”. అల్లర్లు, హింసతో ఏమీ సాధించలేమని, శాంతి, సౌభ్రాతృత్వాలతో సంపాదించింది శాశ్వతంగా మిగిలి పోతుందని పిలుపు నిచ్చాడు. ఇటు బ్రిటీష్ ఇండియాలో, అటు పాకిస్థాన్‌లో 27 ఏళ్లపాటు జైలు జీవితాన్ని అనుభవించిన సరిహద్దు గాంధీ అఫ్గానిస్థాన్‌లోని కాబూల్ నగరానికి వెళ్లి ప్రవాస జీవితం గడిపాడు. 1969లో మహాత్మాగాంధీ శతజయంతి ఉత్సవాల సందర్భంగా గఫర్ ఖాన్ భారత్‌కు వచ్చాడు. ఆయనకు ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఢిల్లీకి వచ్చి అంతర్జాతీయ అవగాహన కింద ఇచ్చే ‘జవహర్ లాల్ నెహ్రూ అవార్డు’ అందుకున్నాడు. పార్లమెంట్ సంయుక్త సమావేశంలో మాట్లాడుతూ ‘మీరు బుద్ధుడిని మరచి పోయినట్లు గానే గాంధీని మరచి పోతున్నారు’ అంటూ ఆవేదన వ్యక్తం చేశాడు. తుది శ్వాస విడిచేంత వరకు నమ్ముకున్న సిద్ధాంతానికే కట్టుబడి జీవించిన గఫర్ ఖాన్ పాకిస్థాన్‌లోని పెషావర్‌లో 1988, జనవరి 20వ తేదీన ఆయన మరణించారు.

# తెల్లజుట్టు సమస్యకు వంటింటి చిట్కా



జుట్టు తెల్లబడటం అనేది నేటి కాలంలో వయసుతో సంబంధం లేకుండా చాలా మందిని బాధిస్తున్న ఒక సాధారణ సమస్య. మార్కెట్లో లభించే రసాయనాలతో కూడిన ఉత్పత్తులు తాత్కాలిక ఉపశమనాన్ని ఇస్తున్నప్పటికీ, వాటి దీర్ఘకాలిక ప్రభావాల గురించి ఆందోళనలు ఉన్నాయి. అయితే, ఈ సమస్యకు మన వంటింట్లోనే ఒక అద్భుతమైన మరియు సహజసిద్ధమైన పరిష్కారం ఉందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. అదే, సొరకాయ ఉపయోగించి తయారుచేసే ప్రత్యేకమైన నూనె. ఈ పురాతన చిట్కా జుట్టుకు పోషణనిచ్చి, దాని సహజసిద్ధమైన నలుపు రంగును తిరిగి తీసుకురావడానికి సహాయపడుతుంది.జుట్టు నల్లబడటానికి సొరకాయ నూనెను తయారుచేసే పద్ధతి చాలా సులభం. ముందుగా, సొరకాయను చిన్న ముక్కలుగా కత్తిరించుకోవాలి. ఈ ముక్కలను కనీసం వారం రోజుల పాటు బాగా ఎండబెట్టుకోవాలి. ఈ ప్రక్రియ వల్ల సొరకాయలోని తేమ పూర్తిగా తొలగిపోయి, దాని పోషక విలువలు నూనెలోకి చేరడానికి సిద్ధమవుతాయి. ఇలా ఎండిన ముక్కలను ఒక మందపాటి పాత్రలో తీసుకోవాలి. తరువాత, ఈ ఎండిన సొరకాయ ముక్కలకు సరిపడా మంచి నాణ్యత గల కొబ్బరి నూనెను (ఎఱతీస్త్రఱఅ జశీఝశీఅబ్ ాఱశ్రీను వాడటం ఉత్తమం) జోడించాలి. ఈ మిశ్రమాన్ని మంటపై ఉంచి, సొరకాయ ముక్కలు రంగు మారే వరకు లేదా ముక్కలు పూర్తిగా నూనెలో కలిసిపోయినట్లు అయ్యే వరకు తక్కువ మంటపై బాగా మరిగించాలి. ఇలా మరిగించడం వల్ల సొరకాయలోని కీలకమైన పోషకాలు మరియు సహజ వర్ణకాలు నూనెలోకి పూర్తిగా విడుదలవుతాయి. అనంతరం, ఆ నూనెను చల్లార్చి, ఒక శుభ్రమైన వడపోత గుడ్డ సహాయంతో వడబోసి, గాలి చొరబడని గాజు సీసాలో నిల్వ చేసుకోవాలి. ఈ ఇంట్లో తయారుచేసిన సొరకాయ నూనెను వారానికి కనీసం ఒకసారి తలకు పట్టించి, వేళ్ళతో సున్నితంగా మసాజ్ చేసుకోవాలి. రాత్రంతా ఉంచి, మరుసటి రోజు ఉదయం మైల్డ్ షాంపూతో తలస్నానం చేయడం వల్ల ఉత్తమ ఫలితం ఉంటుంది. ఇలా తరచుగా చేయడం వలన జుట్టు కుదుళ్ళు బలం

పుంజుకుంటాయి, జుట్టు నల్లబడటం ప్రారంభమవుతుంది. రసాయనాలు లేని ఈ సహజసిద్ధమైన చికిత్స జుట్టు ఆరోగ్యాన్ని మెరుగుపరచడమే కాకుండా, తెల్లజుట్టు సమస్యకు దీర్ఘకాలిక పరిష్కారాన్ని చూపడంలో సహాయపడుతుంది.

# పాదాల తిమ్మిర్లు ఉంటే అనారోగ్యానికి సంకేతం



పాదాల వాపులు వస్తున్నాయంటే తప్పనిసరిగా జాగ్రత్తపడాల్సి ఉంటుంది. నిజానికి చాలా మంది ఈ లక్షణాలను పెద్దగా పట్టించుకోరు. వాపులు, తిమ్మిర్లు తగ్గడానికి తాత్కాలికంగా మందులు వేసుకుని అక్కడితో వదిలేస్తారు. కానీ ఈ చిన్న సమస్యలే చాలా పెద్ద ముప్పుగా మారే ప్రమాదం ఉంటుంది. అందుకే..వీలైనంత త్వరగా స్పందించాలి. మరి ఇలా పాదాల్లో జరిగే మార్పులు ఏయే రోగాలకు సంకేతాలు.

పాదాల ఆరోగ్యాన్ని చాలా మంది పట్టించుకోరు. నిర్లక్ష్యం చేస్తుంటారు. కానీ ఇవే క్రమంగా పెద్దవై ముప్పు తెచ్చి పెడతాయి. చర్మం రంగు మారడం నుంచి తిమ్మిర్లు ఎక్కడం వరకూ ఎన్నో రకాలుగా సమస్యలు వస్తాయి. నడిచేటప్పుడు కూడా ఈ మార్పులు స్పష్టంగా కనబడతాయి. అలాంటప్పుడే తప్పనిసరిగా వైద్యులను సంప్రదించడం మంచిది. ఏ మాత్రం ఆలస్యం చేసినా కండీషన్ సీరియస్ అయ్యే ముప్పు ఉంటుంది. నిజానికి పాదాల్లో ఇలాంటి మార్పులు వస్తున్నాయంటే ఎన్నో తీవ్ర అనారోగ్యాలకు ఇవి సంకేతాలు కావచ్చు అని పలు అధ్యయనాలు తేల్చి చెబుతున్నాయి. ముఖ్యంగా డయాబెటిస్, గుండె సంబంధిత వ్యాధుల లక్షణాలు ఇదే విధంగా ఉంటాయి. పాదాల్లో మంట, కురుపులు రావడం లాంటి లక్షణాలు రక్త సరఫరా సరిగ్గా లేనప్పుడు కనబడతాయి. ముఖ్యంగా నరాలు డ్యామేజ్ అయినప్పుడు కూడా పాదాల్లో ఇలాంటి మార్పులు కనిపించే అవకాశాలున్నాయి. ఇలాంటప్పుడు గుండె జబ్బులు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది.

పాదాల్లో ఉష్ణోగ్రతల్లో మార్పులు వచ్చినప్పుడు కూడా రంగు మారేందుకు అవకాశం ఉంటుంది. ముఖ్యంగా వాపులను మాత్రం తప్పనిసరిగా గమనించాలి. ధమనుల్లో కొవ్వు పేరుకుపోయినప్పుడు, వీటి ఆరోగ్యం సరిగ్గా లేనప్పుడు ఇలా పాదాల్లో వాపులు వస్తాయి. సరైన సమయానికి సరైన వైద్యం అందించకపోతే తీవ్ర సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది. తరచూ తిమ్మిరిగా ఉండడం, దురద లాంటి లక్షణాలు కనిపించాయంటే అది డయాబెటిస్ లక్షణం కావచ్చు. లేదా నరం డ్యామేజ్ అయినప్పుడు కూడా ఇలాంటి లక్షణాలే కనిపిస్తాయి. బ్లడ్ షుగర్ లెవెల్స్ అసలు కంట్రోల్ లో లేనప్పుడు ఇలా జరుగుతుంది. నరాలు ఒత్తిడికి గురైనప్పుడు లేదా ఇంకేదైనా న్యూరో సమస్యలు తలెత్తినప్పుడు ఇలా పాదాల్లో తిమ్మిర్లు

వచ్చే అవకాశం ఉంటుంది. అయితే..ఇలాంటి లక్షణాలు కనిపించినప్పుడు చాలా త్వరగా స్పందించాల్సి ఉంటుంది. లేదంటే ఈ సమస్య కాస్త తీవ్ర ఇన్ఫెక్షన్ కి దారి తీసే ప్రమాదం ఉంది. పాదాల్లో విపరీతమైన నొప్పి, వాపులు వస్తుంటాయి. పాదాలు చాలా బరువెక్కినట్టుగా అనిపిస్తాయి. ఇలాంటి లక్షణాలు కనిపించాయంటే గుండె సంబంధిత సమస్యలు ఉన్నట్టు లెక్క. దీన్నే ఎడిమా అంటారు. ముఖ్యంగా హార్ట్ ఫెయిల్యూర్ కండీషన్స్ లో ఈ సమస్య తలెత్తుతుంది. గుండె కండరాల్లో ఏమైనా ఇబ్బందులు ఉన్నా ఇలాగే పాదాల్లో వాపులు కనిపిస్తాయి. పాదాల్లో ఎక్కువగా కదలికలు వచ్చే కొద్దీ ఈ వాపులు ఎక్కువవుతుంటాయి. ఎక్కువ సమయం పాటు నిలబడినా, ఎక్కువ సేపు కూర్చున్నా వాపులు మరీ ఎక్కువవుతాయి. ఇలాంటి సమయంలో సరైన చికిత్స తీసుకోకపోతే లక్షణాలు మరీ తీవ్రమవుతాయి. పాదాలపై చర్మం పొడిగా మారడం, చర్మం రంగు మారిపోవడం లాంటి లక్షణాలు కనబడతాయి. ఏదైనా గాయం అయినప్పుడు ఎక్కువ రోజుల పాటు మానకుండా అలాగే ఉన్నా అది డయాబెటిస్ లక్షణం కావచ్చు. కొన్ని సార్లు ఈ అల్సర్స్ చాలా తీవ్రమవుతాయి. త్వరగా చికిత్స తీసుకుంటే ఇబ్బంది లేకుండా ఉంటుంది.


# శక్తి తరగకుండా ఉండాలంటే ఈ డైట్ పాటించండి!



నలభై ఏళ్లు దాటిన మహిళల శరీరంలో అనేక ముఖ్యమైన మార్పులు చోటు చేసుకుంటాయి. హార్మోన్ల సమతుల్యతలో మార్పులు, జీవక్రియ (మెటబాలిజం) మందగించడం, ఎముకల సాంద్రత తగ్గడం వంటి కారణాల వల్ల గతంలో ఉన్నంత ఉత్సాహం, శక్తి తరచుగా తగ్గిపోతుంటాయి. ఎంత సమయానికి తింటున్నా కొన్నిసార్లు నీరసం, అలసట చుట్టుముట్టవచ్చు. ఈ దశలో, కేవలం ఆహారం తీసుకోవడం సరిపోదు. శరీరానికి తగిన పోషకాలు అంది, శక్తిని కాపాడుకోవడానికి సమతుల్యమైన (బ్యాలెన్స్‌డ్) ఆహార విధానాన్ని అనుసరించడం చాలా ముఖ్యం. నిపుణులు కూడా దీనినే గట్టిగా సూచిస్తున్నారు. శరీరానికి అవసరమైన అన్ని రకాల విటమిన్లు, ఖనిజాలు సమృద్ధిగా అందాలంటే, ఆహారంలో తాజా పండ్లు, కూరగాయలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి. వివిధ రంగుల్లో ఉండే పండ్లు, ఆకుకూరలు యాంటీఆక్సిడెంట్లను అందించి కణాల ఆరోగ్యాన్ని కాపాడతాయి. ముఖ్యంగా, ఎముకల బలం కోసం కాల్షియం, విటమిన్ డి అవసరం. వీటితో పాటు రక్తహీనతను నివారించేందుకు ఐరన్ అధికంగా ఉండే ఆహార పదార్థాలను కూడా డైట్‌లో చేర్చుకోవాలి. ఈ పవర్‌హౌస్ లాంటి ఆహారాలు రోగనిరోధక శక్తిని పెంచడానికి, దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడానికి సహాయపడతాయి. 40 ఏళు పైబడిన తర్వాత, కండరాల క్షీణతను నివారించడానికి ప్రోటీన్ ఎక్కువగా ఉన్న ఆహారం తీసుకోవడం తప్పనిసరి. అందుకే, ఆహారంలో పాల ఉత్పత్తులు (పాలు, పెరుగు, పన్నీర్), అలాగే మాంసాహారం, గుడ్లు వంటి వాటిని తగిన మోతాదులో చేర్చుకోవాలి. పాల ఉత్పత్తులు కాల్షియంను అందిస్తే, మాంసాహారం, గుడ్లు నాణ్యమైన ప్రోటీన్‌ను అందిస్తాయి. శాఖాహారులు పప్పులు, చిక్కుళ్లు, సోయా వంటి వాటిని తీసుకోవడం ద్వారా ప్రోటీన్ అవసరాలను తీర్చుకోవచ్చు. ఈ కీలకమైన పోషకాలు శరీరాన్ని దృఢంగా ఉంచి, రోజంతా శక్తివంతంగా ఉండేలా చేస్తాయి. శక్తి స్థాయిలను మెరుగుపరచుకోవడానికి, జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుకోవడానికి పీచు పదార్థాలు (ఫైబర్) ఉన్న ఆహారాన్ని డైట్‌లో పెంచాలి. తృణధాన్యాలు, పప్పులు, కూరగాయలలో పీచు పదార్థాలు అధికంగా ఉంటాయి. ఇవి మలబద్ధకాన్ని నివారిస్తాయి. అన్నిటికంటే ముఖ్యంగా, ఎంత మంచి ఆహారం తీసుకున్నా, శరీరం హైడ్రేటెడ్‌గా (సరిపడా నీటితో) ఉండటం చాలా అవసరం. అందుకే, తరచుగా, సరిపడా నీటిని తాగాలి. తగినంత నీరు తాగడం వల్ల నీరసం తగ్గుతుంది, జీవక్రియ సక్రమంగా పనిచేస్తుంది. ఈ మార్పులను పాటించడం ద్వారా 40 ప్లస్ మహిళలు ఆరోగ్యంగా, ఉల్లాసంగా ఉండగలుగుతారు.

# సౌత్ లో నటి కెరీర్ ఊహించని విధంగా!

మృణాల్ ఠాకూర్ అలియాస్ సీతమ్మ సినీ ప్రయాణం గురించి చెప్పాల్సిన పనిలేదు. సీరియల్స్ తో మొదలైన అమ్మడి జర్నీ హీరోయిన్ గా దిగ్విజయంగా కొనసాగుతోంది. మరాఠీ నుంచి బాలీవుడ్ ని దాటుకుని టాలీవుడ్ వరకూ తిరుగులేని ప్రయాణం ఆమె సొంతం. మారాఠీలో – హలో నందన్ – , బాలీవుడ్ లో – లవ్ సోనియా – తో కెరీర్ ప్రారంభించి బాలీవుడ్ లో అనతి కాలంలో బిజీ హీరోయిన్ గా మారింది. – సూపర్ 30 – బట్లా హౌస్ ఘోస్ట్ స్టోరీస్ – లాంటి చిత్రాలు అమ్మడికి హిందీలో సరైన పౌండేషన్ వేయడంతో సక్సెస్ ఫుల్ గా కొనసాగుతోంది. టాలీవుడ్ లో – జెర్సీ– సీతారామం– లాంటి విజయాలు అమ్మడికి ఎనలేని గుర్తింపును తీసుకొచ్చాయి. ఆ చిత్రాల సక్సెస్ తోనే తాను బిజీ కాలేదు. అంతకు మించి గొప్ప పెర్ఫార్మర్ కావడంతోనే అన్నది కాదనలేని నిజం. పాత్రల విషయంలో ఎంతో సెలక్టివ్ గా ఉంటుంది. తాను ఎంపిక చేసుకునే పాత్రల్లోనే గ్లామర్ అప్పీరియన్స్ ఉండేలా చూసుకుంది. ఈ విషయంలో మృణాల్ ఎంతో తెలివైన నిర్ణయాలతో ముందుకు సాగుతోంది. ప్రస్తుతం బాలీవు డ్..టాలీవుడ్ అంటూ రెండు భాషల్ని దున్నేస్తుంది. పారితోషికం పరంగా భారీగానే అందుకుంటుంది.దర్శక, రచయితలు మృణాల్ ని దృష్టిలో పెట్టుకునే పాత్రలు రాస్తున్నారంటే? నటనలో తానేస్థాయికి చేరిందన్నది అంచనా వేయొచ్చు. అయితే తెలుగులో అమ్మడి జర్నీ మాత్రం ఇంత గొప్పగా సాగుతుందని తాను కూడా ఊహించలేదంది. నటిగా తన ప్రయాణమంతా హిందీ చిత్ర పరిశ్రమలో అనుకునే జర్నీ మొదలు పెట్టినట్లు తెలిపింది. సీరియల్స్ లో నటించడం ప్రారంభించినా తర్వాత నటిగా ఏ హైట్స్ కు చేరుకోవాలన్నా? బాలీవుడ్ తప్ప మరో పరిశ్రమ ఆలోచన లేకుండానే చాలా కాలం కొనసాగినట్లు గుర్తు చేసుకుంది.తెలుగు లో సక్సస్ అనంతరం ఇక్కడి అభిమానులు చూపించిన ప్రేమకు తానెంతో ఫిదా అయ్యానంది. వాళ్లకెప్పుడు తాను రుణపడే ఉంటానంది. ఇక్కడింత గొప్ప ప్రయాణం ఉంటుందని ఏనాడు భావించ లేదని..సినిమాలు చేయడం ప్రారంభిం చిన తర్వాత ఇక్కడ నటులకు ఎంత ప్రాధాన్యత ఉంటుంది? గౌరవ, మర్యాద లుంటాయన్నది అర్దమైంది అంది. ఈ బ్యూటీ ఇంకా కోలీవుడ్ లో అడుగు పెట్ట లేదు. కేవలం టాలీవుడ్ అభిమానంతోనే ఇంతగా మురిసిపోతుందంటే? అరవ అభిమానులు ప్రేమ కురిపిస్తే ఎలా ఉంటుందో? అక్కడా సక్సెస్ అయిన తర్వాత అర్దమవుతుంది. అలాగే పాన్ ఇండియాలో వెలిగిపోతున్న కన్నడ, మలయాళ పరిశ్రమ లోనూ అంతే గౌరవం, గుర్తింపు దక్కుతాయి.



# గ్లామర్ తో పిచ్చెక్కిస్తున్న సిమ్రాన్ చౌదరి!

సిమ్రాన్ చౌదరి.. ఈ పేరుకు పరిచయాలు ప్రత్యేకంగా అవసరం లేదు. తన అందంతో, నటనతో, హుందాతనంతో, అమాయకత్వంతో ఇలా అన్ని విధాల ప్రేక్షకులను ఆకట్టుకుంటూ అబ్బాయిల కలల రాకుమారిగా పేరు సొంతం చేసుకుంది. తను నటిస్తే చాలు తన కోసమే సినిమా థియేటర్కు వెళ్లే ఆడియన్స్ కూడా లేకపోలేదు.. అలా విలక్షణమైన నటనతో విపరీతమైన క్రేజ్ సొంతం చేసుకున్న సిమ్రాన్ చౌదరి.. స్టార్ హీరోయిన్గా ఎదిగే ప్రయత్నం చేస్తుంది కానీ అందుకు తగ్గట్టు అవకాశాలైతే పడడం లేదు అని స్పష్టంగా తెలుస్తోంది

అందులో భాగంగానే ఇటు సోషల్ మీడియా ద్వారా ఫాలోవర్ లను పెంచుకోవడానికి తెగ ప్రయత్నాలు చేస్తోంది. ఇంస్టాగ్రామ్ వేదికగా రోజుకొక ట్రెండీ ఔట్ ఫిట్ తో దర్శనమిస్తూ కుర్రాళ్ళ గుండెల్లో గుబులు పుట్టిస్తోంది. ముఖ్యంగా అబ్బాయిలే కాదు అమ్మాయిలు కూడా ఈమె ఫ్యాషన్స్ కి ఫిదా అవుతున్నారు. అలాంటి డ్రెస్లను రీ క్రియేట్ చేస్తూ తమ అందంతో అటు తమ స్నేహితులను కూడా ఆకట్టుకుంటున్నారు. ఇలా ఎప్పటికప్పుడు యువతలో విపరీతమైన క్రేజ్ దక్కించుకుంటున్న సిమ్రాన్ చౌదరి తాజాగా ఇన్స్టాగ్రామ్ వేదికగా కొన్ని ఫోటోలతో దర్శనమిచ్చింది. షర్టును తలపించేలా బ్లాక్ డ్రెస్ ధరించిన ఈమె అందులో టాప్ అందాలను హైలెట్ చేస్తూ హీట్ పుట్టించింది. జుట్టును అలా గాలికి వదిలేసి తన అందంతో మాయ చేసింది.ముఖ్యంగా మత్తెక్కించే ఈమె కళ్ళు కుర్రాళ్లకు నిద్ర లేకుండా చేస్తున్నాయని నెటిజన్స్ కామెంట్లు చేస్తున్నారు. ఇక ఆమె స్టైల్ మరింత ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. మొత్తానికైతే తన అందంతోనే కాదు తన ఫేస్ ఎక్స్ప్రెషన్స్ తో కూడా ఆకట్టుకుంటుంది సిమ్రాన్ చౌదరి. సిమ్రాన్ చౌదరి షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి అటు అభిమానులు కూడా భిన్న విభిన్నమైన కామెంట్లు పెడుతూ కామెంట్ బాక్స్ నింపేస్తున్నారు.1996లో హైదరాబాదులోనే జన్మించిన ఈ తెలుగమ్మాయి.. హైదరాబాదులోని డిఆర్ఎస్ ఇంటర్నేషనల్ స్కూల్ లో పదవ తరగతి పూర్తి చేసింది. సెయింట్ ఫ్రాన్సిస్ ఉమెన్స్ డిగ్రీ కాలేజ్ నుండి డిగ్రీ పట్టా అందుకుంది సిమ్రాన్ చౌదరి. 12 ఏళ్ల వయసు అనగా 8 లేదా 9వ తరగతి చదువుతున్న సమయంలోనే కమర్షియల్ యాడ్స్ లో నటించి అభిమానులను సంపాదించుకున్న ఈమె ఆ తర్వాత మోడలింగ్ రంగంలోకి అడుగు పెట్టింది. అక్కడ తన ఫ్యాషన్ సెన్స్ తో ప్రతి ఒక్కరిని ఆకట్టుకొని.. 2012లో మిస్ ఆంధ్ర ప్రదేశ్ గా , టాలీవుడ్ మిస్ హైదరాబాద్ గా టైటిల్ అందుకున్న ఈమె 2017లో ఫెమినా మిస్ ఇండియా తెలంగాణ అవార్డును కూడా దక్కించుకుంది.2014లో హమ్ తుమ్ అనే చిత్రం ద్వారా తెలుగు ప్రేక్షకులను పలకరించిన ఈమె.. ఆ తర్వాత ఈ నగరానికి ఏమైంది అనే సినిమాలో నటించి మరింత పాపులారిటీ అందుకుంది. ప్రస్తుతం ఈ నగరానికి ఏమైంది రిపీట్ లో కూడా నటిస్తోంది. త్వరలోనే ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది.



## మస్టర్డ్ లెహంగాలో స్టన్స్ చేసిన శ్రీలీల: పాన్-ఇండియన్ స్టార్ గ్లామరస్ ఫోటోషూట్

# చీరకట్టులో గిలిగింతలు పెడుతున్న మానస వారణాసి.. ఆ స్టైల్ కే ఫిదా గురూ!

సినిమా అనే రంగుల ప్రపంచంలో ముఖానికి రంగు పులుముకొని ప్రేక్షకులను ఆకట్టుకోవాలని ఎంతోమంది పరితపిస్తున్నారు. అందులో భాగంగానే సామాన్యులను మొదలుకొని సెలబ్రిటీల వారసులు కూడా ఇండస్ట్రీలోకి అడుగు పెడుతూ తమ టాలెంటును నిరూపించుకుంటున్నారు. ఇంకొంతమంది సినిమాపై ఇష్టంతో మోడల్స్ గా మారి ఇష్టంతో కష్టమైన పనులను కూడా చేస్తూ ఆఖరికి మిస్ ఇండియా, తెలంగాణ మిస్ వరల్డ్ టైటిల్స్ ను సొంతం చేసుకొని ఆ తర్వాత సినిమా ఇండస్ట్రీలోకి అడుగుపెడుతున్నారు.అలా మార్గం ఏదైనా సరే ఇండస్ట్రీలోకి రావాలనే కలను నెరవేర్చుకుంటున్నారు. అలాంటి వారిలో మానస వారణాసి కూడా ఒకరు. ఫెమినా మిస్ ఇండియా 2020 అందాల పోటీలో పాల్గొని కిరీటాన్ని అందుకున్న ఈమె.. పలు యాడ్స్ లో కూడా నటించి ఆకట్టుకుంది. ఇక 2020 డిసెంబర్ 20న కోకో కోలా మ్యూజిక్ హాల్లో జరిగిన మిస్ వరల్డ్ పోటీలో భారతదేశం తరపున ప్రాతినిధ్యం వహించి పదవ స్థానంలో నిలిచింది. అలాంటి మానస వారణాసి 1997 మార్చి 27న హైదరాబాదులో జన్మించింది.. ఈమె తండ్రి ఉద్యోగం కారణంగా మలేషియాకు వెళ్లిన మానస 2012లో పదవ తరగతి పూర్తి చేసింది. ఆ తర్వాత హైదరాబాద్ కి వచ్చి.. ఎఫ్ఐఐటి జేఈఈ లో ఇంటర్మీడియట్ పూర్తి చేసిన ఈమె.. వాసవి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ లో కంప్యూటర్ సైన్స్ పూర్తి చేసి ఫ్యాక్ట్ సెట్ లో ఫైనాన్షియల్ ఇన్ఫర్మేషన్ ఎక్స్చేంజ్ విశ్లేషకురాలిగా కూడా పనిచేసింది.

ఇక ఆ తర్వాతే మోడల్ గా మారి పలు అందాల పోటీలలో పాల్గొని తనకంటూ ఒక



గుర్తింపు తెచ్చుకున్న ఈమె.. గత ఏడాది దేవకీ నందన వాసుదేవా అనే సినిమా ద్వారా హీరోయిన్గా ఇండస్ట్రీకి పరిచయమైంది. మొదటి సినిమాతోనే అందరి దృష్టిని ఆకట్టుకుంది. ఇందులో అశోక్ గల్లా హీరోగా నటించారు. ఈ ఏడాది కపుల్ ఫ్రెండ్లీ అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వస్తోంది. అశ్విన్ చంద్రశేఖర్ దర్శకత్వంలో సంతోష్ శోభన్ హీరోగా, మానస వారణాసి హీరోయిన్గా వస్తున్న చిత్రం ఇది. ఈ చిత్రాన్ని యు వి క్రియేషన్స్ , యు వి కాన్సెప్ట్స్ బ్యానర్లపై అజయ్ కుమార్ రాజు నిర్మిస్తున్నారు. ఇక ఇటీవల ఈ సినిమాకు సంబంధించిన ట్రైలర్ రిలీజ్ ఈవెంట్ నిర్వహించగా అందులో తన అద్భుతమైన లుక్స్ తో స్పెషల్ అట్రాక్షన్ గా నిలిచింది మానస వారణాసి.ఇకపోతే తాజాగా అవే ఫోటోలను ఆమె ఇంస్టాగ్రామ్ వేదికగా పంచుకోవడంతో ఆమె అందాన్ని చూసి అభిమానులు మంత్రముగ్ధులవుతున్నారు.